


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 24-03-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 169 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జనతా కర్ఫ్యూ పాటించాలి

- ఆదేశాలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష
- ఎపిడెమిక్ డిసీసెస్ యాక్ట్ ఆఫ్ 1897 అమలు
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : కరోనా వైరస్ విస్తరణను అరికట్టడంలో భాగంగా జనతా కర్ఫ్యూను పాటించాల్సిందిగా అటు ప్రధాని నరేంద్ర మోదీ, ఇటు ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఇచ్చిన పిలుపును ఆదివారం అక్షరాల అమలు చేసిన ప్రజలు సోమవారం అదే స్ఫూర్తిని కొనసాగించలేకపోయారు. దీనిపై నరేంద్ర మోదీ అసంతృప్తి వ్యక్తం చేయగా, జనతా కర్ఫ్యూను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం నాటి కర్ఫ్యూను ఈ నెల 31వ వరకు పొడిగిస్తున్నామని, దీన్ని కచ్చితంగా అమలు చేయడం కోసం ఈ ఉత్తర్వులను ఎపిడెమిక్ డిసీసెస్ యాక్ట్ ఆఫ్ 1897 కింద నోటీఫై చేసినట్లు కేసీఆర్ ప్రకటించారు. కరోనా వైరస్ విస్తరించకుండా నిరోధించడంలో భాగంగా ఈ చట్టంలోని రెండవ సెక్షన్‌ను ప్రయోగించాల్సిందిగా మార్చి 11వ తేదీన కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టంలోని రెండవ సెక్షన్ కింద ప్రభుత్వాధికారులకు ప్రత్యేక అధికారాలు సిద్ధిస్తాయి. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా రేవులు, విమానాశ్రయాలు, రైల్వే, బస్సు స్టేషన్లలోనే కాకుండా ఆయా ప్రయాణ సాధనాల్లో ప్రయాణికులను తనిఖీ చేయవచ్చు, రోడ్లపై తిరక్కుండా నియంత్రించవచ్చు. ఆంక్షలు విధించవచ్చు. అనుమానితులను నిర్బంధంగా వైద్య పరీక్షలకు, ఆ తర్వాత వైరస్ నిర్ధారితులను నిర్బంధ వైద్య శిబిరాలకు తరలించవచ్చు. వైరస్ బాధితుల చికిత్స విషయంలో ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవచ్చు. అధికారుల ఆదేశాలను ఉల్లంఘించిన వ్యక్తులపై, సంస్థలపై ఐపీసీ (1860)లోని 188వ సెక్షన్ కింద శిక్షలు విధించవచ్చు. ఆరు నెలల జైలు లేదా వెయ్యి రూపాయల జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇతర సముచిత శిక్షలు విధించే హక్కు సంబంధిత మేజిస్ట్రేట్లకు ఉంటుంది. ఎపిడమిక్ డిసీసెస్ యాక్ట్ ఆఫ్ 1897 కింద అధికారాలకు లభించే ప్రత్యేక అధికారాలను ప్రశ్నించే హక్కు ప్రజలకు లేదు. ఈ విషయంలో న్యాయ విచారణ నుంచి అధికారులకు చట్టం పూర్తి మినహాయింపు ఇస్తోంది. దీనిఅర్థం అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే ఐపీసీలోని 188వ సెక్షన్ కింద శిక్షార్హులవుతారు. ఎపిడమిక్ డిసీసెస్ ఆఫ్ 1897ను గుజరాత్‌లో కలరా నియంత్రణకు 1918లో, చత్తీస్‌గఢ్‌లో మలేరియా, డెంగ్యూ నియంత్రణకు 2015లో, పుణేలో స్వైన్ ఫ్లూ తరువాయి 2లో..

### ప్రజల సహకారంతోనే

# కరోనా నియంత్రణ సాధ్యం



- ఏపీలో కరోనా వ్యాప్తి రెండవ దశ
- నియోజకవర్గానికి 100 పడకల ఐసోలేషన్ వార్డులు
- 108 సిబ్బందికి అవసరమైన పరికరాలు
- సామాజిక దూరం.. పరిశుభ్రత పాటించాలి
- సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సమీక్ష
- హెల్త్ బులెటిన్ విడుదల - ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని

తూర్పు గోదావరి: కరోనా నియంత్రణకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో నమోదు అయిన 6 కరోనా పాజిటివ్ కేసులలో వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఏపీలో కరోనా వ్యాప్తి రెండవ దశలో ఉందని, మూడవ దశలోకి వెళ్లకుండా నిరోధించేందకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందుకోసం కరోనా పాజిటివ్ కేసులు వచ్చిన జిల్లాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించమని సీఎం జగన్ ఆదేశించినట్లు చెప్పారు.

**కరోనా నుంచి కోలుకున్న వృద్ధుడి మృతి**

కాగా.. ప్రజల సహకారంతోనే కరోనాను నియంత్రించగలమని మంత్రి అన్నారు. పాజిటివ్ కేసులు నమోదు అయిన జిల్లాలలో ప్రజలను మరింతగా అప్రమత్తం చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గానికి 100 పడకల ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 108 సిబ్బందికి అవసరమైన పరికరాలు.. వస్తువులు అందించడంతో పాటుగా.. వారికి మనోధైర్యాన్ని నింపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో కరోనా వ్యాప్తి తక్కువగా ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక దూరం.. పరిశుభ్రత పాటిస్తే కరోనాను నియంత్రించగమన్నారు. లాక్ అవుట్ నేపథ్యంలో ఎవరైనా నిత్యవసర వస్తువుల ధరలు పెంచినా... బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. కరోనాపై వైద్యఆరోగ్యశాఖ హెల్త్ బులెటెన్ విడుదల చేసింది. తరువాయి 2లో..

### విదేశీయులు ఎవరైనా వస్తే ముందుగా క్వారంటైన్ హోంకు

# స్వచ్ఛందంగా తరలి రావాలి

- విమ్స్ క్వారంటైన్‌లో 31 మంది ఉన్నారు
- ఉగాది పండుగను ఎవరి ఇళ్లలో వారు చేసుకోవాలి
- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- క్వారంటైన్ వైద్యులతో సమావేశం
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : వివిధ దేశాల నుండి వచ్చిన వారు ఎవరైనా ఉంటే వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం విమ్స్ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విమ్స్‌లో క్వారంటైన్ వార్డులో 31 మంది కజికిస్తాన్, దుబాయ్, ఖతార్, అబుదాబి, తదితర దేశాల నుండి వచ్చిన వారు వైద్యుల పరిశీలనలో ఉన్నారని చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం విదేశాల నుండి వచ్చినపుడు 14 రోజులు పరిశీలనలో ఉండాలని తెలిపారు. వారిలో కరోనా వైరస్ లక్షణాలు లేకపోతే అలాంటివారిని వారి గృహాలకు పంపనున్నట్లు చెప్పారు. సామాజిక బాధ్యతగా విదేశాల నుండి వచ్చిన వారు వాలంటరీగా (స్వచ్ఛందంగా) సంబంధిత పోలీసు స్టేషన్‌లో తమ వివరాలు తెలియజేసి సహకరించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన పిలుపునిచ్చారు.

అల్లిపురంలో కరోనా వైరస్ పాజిటివ్ వచ్చిన వ్యక్తి హైదరాబాద్ నుండి నేరుగా తమ ఇంటికి వెళ్లడంతో తన భార్యకు కరోనా వైరస్ పాజిటివ్ వచ్చిందని చెప్పారు. ఛాతీ, కెజిహెచ్, మెంటల్ ఆసుపత్రుల్లో ఐసోలేషన్ వార్డులు ఉన్నాయని, కరోనా లక్షణాలు ఏమైనా ఉంటే ఐసోలేషన్ వార్డుల్లో ఉంచి అలాంటి వారి తరువాయి 3లో..

### విదేశాల నుంచి వచ్చే వారు

## వివరాలివ్వకుంటే కేసులే..

### డీజీపీ హెచ్చరిక



అమరావతి : విదేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే వారంతా తమ వివరాలను తప్పినిసరిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందించాలని డీజీపీ గౌతమ్ సవాంగ్ సూచించారు. ఎవరైనా వివరాలు తెలపని తరువాయి 2లో..

# కరోనా.. ఏపీ వ్యాప్తంగా హైఅలర్ట్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయిన ప్రాంతాల్లో అధికార యంత్రాంగం హైఅలర్ట్ ప్రకటించింది. విశాఖ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరులో స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజల్లో చైతన్యం నింపే దిశగా అధికారులు, సిబ్బంది తలమునకలవుతున్నారు. గ్రామ వలంటీర్లు, రెవెన్యూ, పోలీసు, వైద్య సిబ్బందితో కూడిన బృందాలతో ఇంటింటికి సర్వే చేస్తున్నారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. స్థానికంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

**విజయవాడ..**

ప్యారిస్ నుంచి విజయవాడ వచ్చిన ఓ యువకుడికి శనివారం కరోనా పాజిటివ్‌గా తేలడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. కరోనా పాజిటివ్ వచ్చిన





యువకుడి కుంటుంబ సభ్యులకు వైరస్ సోకినట్లు అనుమానం రావటంతో వారికి అధికారులు పరీక్షలు నిర్వహించారు. పరీక్షించిన కుటుంబ సభ్యుల రెండు శాంపిల్స్ నెగిటివ్‌గా తేలాయి. కాగా మరో అనుమానిత వ్యక్తి శాంపిల్ కూడా నెగటివ్ అని అధికారులు తేల్చారు. మూడు రోజుల కిందట ప్యారిస్ నుంచి నగరానికి వచ్చిన యువకుడు ఈ నెల 17, 18వ తేదీల్లో హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నాడు. 18న జర్వం రావడంతో అనుమానంతో ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చాడు. ఆ సమయంలో వైద్యులు అతన్ని పరీక్షించి రక్తనమూనాలు ల్యాబ్‌కు పంపించారు. 21న అతనికి కరోనా ఉన్నట్లు నిర్ధారణ అయింది.

అతను ఉండే ప్రాంతంలో 3 నుంచి 5 కిలోమీటర్ల పరిధిలోని ఇళ్లలో గ్రామ వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో కూడిన 50 బృందాలతో సర్వే తరువాయి 2లో..



# కరోనా నివారణకు సమష్టి పోరాటం చేద్దాం

## రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్




శ్రీకాకుళం: కరోనా వైరస్ పై సమష్టి పోరాటం చేసి నివారిద్దామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ పిలుపునిచ్చారు. కరోనాపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటిండెంట్, జిల్లా అధికారులతో సోమ వారం సమీక్షించారు. కరోనా ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని మంత్రి అన్నారు. నివారణ చర్యలు గట్టిగా తీసుకోవలసిన తరుణం ఆసన్నమైందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం జిల్లాలో చేపట్టిన చర్యలు బాగున్నాయని ప్రశంసించారు. ప్రజలు మరింత చైతన్య వంతులుగా ఉండాలని కోరారు. బాధ్యతాయుతంగా ఉంటూ వైరస్ నివారణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎవరూ ఇల్లు వదిలి బయటకు రావద్దని హితవు పలికారు. అత్యవసరాలు, నిత్యావసర సరుకులు మినహా మిగిలిన దుకాణాలను మూసివేయుటకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాలు జారీ చేసారని పేర్కొన్నారు. అందరూ సమష్టిగా పోరాటం చేసి, నివారిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 6 కేసులు వచ్చాయని, నెల్లూరు కేసు తిరిగి ఇంటికి వచ్చే దశలో ఉందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ వాలంటీర్లు, ఆశా, ఏఎన్ఎంలు, నర్సింగ్ విద్యార్థులు జిల్లాలో ఇంటింటా సర్వే చేసారన్నారు. విదేశాల నుండి వచ్చనవారి వివరాలు సేకరించామని ప్రస్తుతం 259 మందిని గృహ నిర్బంధంలో ఉంచామని చెప్పారు. 20 మంది జిల్లా సీనియర్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు.

గృహ నిర్భందంలో ఉన్నవారి ఇళ్ళకు స్టిక్కర్లు అంటించడం జరుగుతుందని తెలిపారు. విదేశాల నుండి వచ్చేవారి సమాచారం తీసుకొనుటకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలో హైపో క్లోరైడ్, బ్లీచింగ్ చల్లటం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో నివారణ చర్యలు పకడ్బందీగా చేపడుతున్నామని పేర్కొంటూ అప్పటికీ కేసులు వస్తే చికిత్స అందించుటకు ప్రభుత్వం సర్వజన ఆసుపత్రిలో 40 బెడ్లు సిద్ధం చేసామని, మరో 50 సిద్ధం అవుతున్నాయని వివరించారు. టెక్కలి, పాలకొండ, రాజాం తదితర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఏర్పాటు చేసామని అన్నారు. జెమ్స్, కిమ్స్, జి.ఎం.ఆర్., గొలివి, అమృత, సింధూర, పివిఆర్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 50 బెడ్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. 11 వెంటిలేటర్లు, ఆక్సిజన్ యూనిట్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కరోనా నివారణకు ఐసోలేషన్ ఉత్తమ మార్గంమని చెప్పారు. జిల్లాలో 500 ప్రత్యేక గదులను డా.బి.ఆర్. విశ్వవిద్యాలయం, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇతర దేశాల నుండి జిల్లాకు వచ్చే వారికి ఎయిర్ పోర్ట్ నుండి నేరుగా ప్రత్యేక గదుల్లో పెట్టడం జరుగుతుందని అన్నారు. మంగళవారం నాటికి గదులు సిద్ధం అవుతాయని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళడం, ఇతర ప్రాంతాలకు వెళ్ళడం జరుగుతుందని వారికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసామని చెప్పారు. జిల్లా నుండి 4 గురు నమూనాలు పంపించగా నెగిటివ్ వచ్చిందని, మరో 3 నివేదికలు రావాల్సి ఉందని చెప్పారు. నమూనా లను పరీక్షలకు కాకినాడ పంపిస్తున్నామని అన్నారు. పాజిటివ్ వస్తే 3 కిలోమీటర్ల వరకు ప్రత్యేక జోన్ పరిగణించి మొత్తం ప్రాంతంలో నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసామని, రెండు 108 వాహనాలను ప్రత్యేకంగా దీనికి కేటాయించి కేసుల రవాణాకు సిద్ధంగా ఉంచామని వివరించారు. జిల్లాలో రవాణా వ్యవస్థ నిలిపివేయడం జరిగిందని, నాణ్యమైన బియ్యం పంపిణీకి వినియోగిస్తున్న ఆటోలను ఆయా గ్రామాలకు అత్యవసర వాహనాలుగా ఉపయోగించటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసరాలు, నిత్యావసరాలు మినహా మిగిలిన దుకాణాలను మూసివేయుటకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఉద్యోగులు షిఫ్టుల వారీగా పనిచేయుటకు చర్యలు చేపట్టామని అన్నారు. గ్రామాల నుండి నగరం, పట్టణాల్లోకి జనప్రవాహం అధికంగా లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**సమావేశంలో సామాజిక దూరం**

సమావేశంలో సామాజిక దూరం పాటించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులకు సూచించారు. ఒక మీటరు దూరం అధికారుల మధ్య ఉండాలని పేర్కొంటూ అధికారులు దూరంగా కూర్చునే విధంగా చేసారు. కరోనా నియంత్రణ ముఖ్య చర్యల్లో సామాజిక దూరం పాటించడం అత్యంత అవసరం. ఈ దూరాన్నిప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పోలీసు సూపరింటిండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జాయింట్ కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ -2 ఆర్.గున్నయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, కరోనా ప్రత్యేక అధికారి జి.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ చెంచయ్య, డిసిహెచ్ఎస్ బి.సూర్యారావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మారావు, బిసి కార్పొరేషన్ ఇ.డి జి.రాజారావు, మత్స్య శాఖ జెడి డా.వివి కృష్ణ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పరిషత్ సిఇఓ జి.చక్రధర రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజక్టు డైరక్టర్ ఏ.కళ్యాణ చక్రవర్తి, జిఎస్టి సహాయ కమీషనర్ కె.అపర్ణ, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.వి.ప్రసాద్, ఎస్డిసిలు బి.శాంతి, ఆర్.గణపతి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల బంద్‌తో మందుబాబులు విలవిల

**- నెల 31 వరకూ మూసివేతకు ఆదేశాలు జారీ**




దేవరాపల్లి : కరోనా వైరస్ మందుబాబుల పాలిట శాపంగా మారింది. ఆదివారం జనతా కర్ఫ్యూ విధించడంతో అన్ని సకల బంద్ పాటించాయి. వాటిలో భాగంగానే వైన్ షాపులు కూడా మూతపడ్డాయి. ఇంక అంతే మందుబాబులు ఒక రోజంతా మందు కోసం ఆరా తీసి, బెల్టుషాపులు వెంట పరుగులు తీశారు. అయితే బెల్టు షాపులు కూడా ఎత్తివేయడంతో కొంత విలవిలలాడారు. సోమవారం ఉదయం 11 గంటలకు బ్రాంది షాపులకు తెరుస్తారని ఎదురుచూశారు. ఇంతలో మందుబాబులకు షాక్ ఇచ్చే వార్త బయటకు వచ్చింది. కరోనా వైరస్ పై ప్రభుత్వం సీరియస్ గా నిర్ణయం తీసుకోవడంతో ఈ నెల 31 వరకు వైన్ షాపులు మూసి వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఓ వైన్ షాప్ సూపర్వైజర్ విచారణ కోరగా ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చిన అంతవరకు బ్రాందీ షాపులు తెర వద్దని మెసేజ్ లు వచ్చాయని, అంతవరకు షాపులు తెరవమని తేల్చిచెప్పడంతో మందుబాబులకు ఏం చేయాలో మింగుడుపడలేదు. ఒకరోజు కై ఆగ లేని వారు వారం రోజులపాటు ఎలా గడుపుతారు. అని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట పంచాయితీకి చెందిన నలుగురు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక టీడీపీ నాయ కుల సమక్షంలో సోమవారం అదే గ్రామానికి చెందిన చిరికి నాగమయ్యా, చొక్కాకుల సింహాచలం నాయుడు, వంకా చిన్నారావు, వనం మహేష్‌లు టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఈ సంద ర్భంగా టీడీపీ నాయ కులు కర్రి సింహాద్రి నాయుడు, చీటిమిరెడ్డి సూర్యనారా యణ వారికీ పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తు స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో నాయకులు పర వాడ రవి, ఆదిరెడ్డి నాయుడు, నంబారు వెంకటరావు, చిరికి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వైరస్‌పై అవగాహన

గొలుగొండ : మండలంలోని అన్ని పంచా యతీలలో ప్రజలకు కరోనా వైరస్ పై అవగాహన కల్పించేందుకు మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈవోపిఆర్డి సీతయ్య ఆధ్వర్యంలో... ఈ వాహనం ద్వారా పాకలపాడు, పుత్తడి గైరంపేట పంచాయతీలలో గ్రామ గ్రామాన కరోన వైరస్ పై విస్తృత అవగాహన కల్పించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



విశాఖపట్నం : ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు అనే నినాదంతో సోమ వారం జివియంసీ 33 వార్డులో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో వెంకటేశ్వర మెట్ట, హరిజన వీధి , సాయిబాబా వీధి, నారాయణ వీధి, మిరపకాయలు వీధి, తదితర ప్రాంతాల్లో హ్యాండ్ మైక్ పట్టు కుని తిరుగుతూ కరోనా వైరస్ మీద వార్డ్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, కర పత్రాలు మరియు మాస్కులు 2000 మందికి పంపిణీ చేయడం జరిగింది. వైరస్ మీద ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ ప్రభావం తీవ్రమవు తున్న తరు ణంలో ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించండి.

**కరోనా వైరస్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. స్నేహితులు, సన్నిహితులను కలిసినప్పుడు షేక్ హ్యాండ్ కు బదులు నమస్కారం చేయండి2. ముక్కు కళ్ళు, నోటిని చేతులతో పదే పదే ముట్టుకోవద్దు
3. తరచుగా చేతులను సబ్బుతో కడుక్కోవాలి.
4. జలుబు, దగ్గు ఉన్నవారికి దూరంగా ఉండాలి5. జనాలు గుంపులుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లడం తగ్గించాలి6. ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది.

ఈ కార్యక్రమంలో 33వార్డు వివిధ మహిళా సంఘం అధ్యక్షురాలు విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి, సత్య, మాధవి, లక్ష్మి, చిన్న, పాల్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## జనతా కర్ఫ్యూ పాటించాలి

నియంత్రణకు 2009 ప్రయోగించారు. ఈ చట్టం స్వాతంత్ర్యానికి పూర్వందైనా పటిష్టంగా పనికొస్తుంది కనుక దీన్ని సవరించాల్సిన అవసరం రాలేదని రాజ్యాంగ నిపుణులు, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కాశ్యప్ అభిప్రాయపడ్డారు.

## ప్రజల సహకారంతోనే కరోనా నియంత్రణ సాధ్యం

ఇప్పటివరకూ రాష్ట్రంలో ఆరు పాజిటివ్ కేసులు నమోదైనట్లు వెల్లడించింది. నెల్లూరు జిల్లాకు చెందిన ఓ వ్యక్తికి పాజిటివ్ రాగా అతడు కోలుకుంటున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు విదేశాల నుంచి 13,301 మంది వచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే వారిలో 11,206 మంది స్వీయనిర్భందంలో ఉన్నట్లు వెల్లడించింది. 2,222 మందికి హోమ్ ఐసోలేషన్ పూరైనట్లు.. మరో 11026 మంది హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకూ వైద్యులు 178 శాంపిళ్లను పరీక్షించగా 150 శాంపిళ్లు నెగిటివ్ వచ్చాయి. మరో 22 శాంపిళ్లకు సంబంధించి రిపోర్టులు రావాల్సి ఉందని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది.

కాగా.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఐసోలేషన్ క్వారంటైన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో 200 పడకల కోవిడ్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో ఇప్పటి వరకు ఆరు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయన్న సీఎం జగన్ వారిలో ఒకరికి నయం అయిందన్నారు. మీ చుట్టుపక్కల ఉన్న వారికి కరోనా లక్షణాలు ఉంటే 104కు నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలన్నారు.

## విదేశాల నుంచి వచ్చే వారు వివరాలివ్వకుంటే కేసులే..

పక్షంగా వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు విజయవాడలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కరోనా వైరస్ నియంత్రణకు రాష్ట్ర ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విదేశాల నుంచి వచ్చిన వారిలోనే ఎక్కువగా కొవిడ్ లక్షణాలు బయట పడుతున్నాయని డీజీపీ సవాంగ్ అన్నారు. విదేశాల నుంచి వచ్చిన వారు ఆరోగ్య శాఖకు విధిగా తమ సమాచారం అందించేలా వారి కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు ప్రజలంతా ఇంట్లోనే ఉండాలన్నారు. దీని వల్ల ఎంతో మంది ప్రజల ప్రాణాలు కాపాడినవారం అవుతామని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని డీజీపీ సవాంగ్ స్పష్టం చేశారు. విదేశాల నుంచి వచ్చిన వారు విధిగా నిబంధనలు, సూచనలు పాటిస్తున్నారా? లేదా? అనే విషయాలను సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది పరిశీలిస్తారని డీజీపీ గౌతం సవాంగ్ వివరించారు. కాగా, విజయవాడలో ఓ కరోనా పాజిటివ్ కేసు నమోదైన నేపథ్యంలో నగరంలో ఏప్రిల్ 14వ తేదీ వరకు 144 సెక్షన్ విధిస్తూ పోలీసు శాఖ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## కరోనా.. ఏపీ వ్యాప్తంగా హైఅలర్ట్

చేశారు. అలాగే బాధితుడు ఢిల్లీ నుంచి వచ్చిన మార్గం.. రవాణా సదుపాయాలను గుర్తించే చర్యలు చేపట్టారు. బాధితుడు హైదరాబాద్ నుంచి క్యాబ్‌లో విజయవాడకు వచ్చినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో అతన్ని తీసుకొచ్చిన క్యాబ్ డ్రైవర్ ఎవరు? విజయవాడకు వచ్చాక బాధితుడు ఈ మూడు రోజుల్లో ఎవరెవరితో మాట్లాడారు? ఎవరెవరిని కలిశాడు? అని అధికారులు ఆరా తీస్తున్నారు. అలాగే అతని కుటుంబ సభ్యులు ఎక్కడికైనా వెళ్లారా? అనే కోణంలోనూ అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రజల్లో చైతన్యం నింపే దిశగా అన్ని స్థాయిల్లో అధికారులు, సిబ్బంది చర్యలకు ఉపక్రమించారు. జిల్లాలో ఇప్పటికే విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు మూతపడ్డాయి. జిల్లాలో విదేశాల నుంచి వచ్చిన 1,005 మంది వివరాలతో కూడిన జాబితా జిల్లాకు చేరింది.

**ఇంటింటా సర్వే..**

జిల్లాలో గ్రామ వలంటీర్లు, రెవెన్యూ, పోలీసు, వైద్య సిబ్బందితో కూడిన బృందాలతో ఇంటింటి సర్వే చేపట్టారు. విదేశాల నుంచి వచ్చిన వారితోపాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ఎవరైనా ఉన్నారా? వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాలను తెలుసుకుంటారు. దీంతోపాటు కుటుంబ సభ్యులకు కరోనా నియంత్రణకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తెలియజేస్తున్నారు. ఇప్పటి వరకు విదేశాల నుంచి జిల్లాకు 1,005 మంది వచ్చినట్లు అధికారికంగా తెలుస్తోంది. వీరందరిని పారామెడికల్ సిబ్బంది పర్యవేక్షిస్తోంది. అలాగే విదేశాల నుంచి వచ్చినా అధికారులకు సమాచారం ఇవ్వని వారు సైతం వెంటనే తమ వివరాల్ని నమోదు చేయాలని కోరుతున్నారు.

**ప్రజలంతా సహకరించాలి: కలెక్టర్ ఇంతియాజ్**

కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య ప్రజానీకం తమవంతు సామాజిక బాధ్యతలను చాటాల్సిన సమయం ఆసన్నమైందని జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చే వరకు ఇళ్లకే పరిమితం కావాలని చెప్పారు. పదేళ్లలోపు పిల్లలు, 65 ఏళ్లు దాటిన వృద్ధుల పట్ల జాగ్రత్త వహించాలని, ప్రయాణాలు, శుభకార్యాలు వాయిదా వేసుకోవాలని ఆయన కోరారు.

**ఏప్రిల్ 14వరకు 144 సెక్షన్ నగర సీపీ ద్వారకాతిరుమలరావు**

విజయవాడలో తొలి కరోనా కేసు నమోదైన నేపథ్యంలో ఏప్రిల్ 14వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నగర పోలీసు కమిషనర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. విజయవాడలో కరోనా కంట్రోల్ రూమ్ నెంబర్ 7995244260కు ఫోన్ చేయడం ద్వారా కరోనాపై ఫిర్యాదులు చేయవచ్చని ఆయన తెలిపారు.

**విశాఖపట్నంలో పరిస్థితి..**

విశాఖలో కరోనా నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి 144 సెక్షన్ అమలుచేస్తున్నట్లు కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు. ప్రజలంతా జిల్లా యంత్రాగానికి సహకరించాలని కోరారు. కరోనా అనుమానితుల కోసం మరిన్ని క్వారంటైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విమ్స్ ఆసుపత్రిలో 400 పడకలు ఏర్పాటు చేయడంతో పాటు ఆంధ్ర వైద్య కళాశాలలో 200 పడకలు సిద్దం చేయనున్నామని తెలిపారు.

వీటితో పాటు ప్రాంతీయ కంటి ఆసుపత్రి, మెంటల్ కేర్ ఆసుపత్రి, గీతం కాలేజీలో మరిన్ని పడకలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరో 62 ఆసుపత్రుల్లో ఐసోలేషన్ పడకల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. కేజీహెచ్‌లో అత్యవసర వైద్య సేవలకు వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. కరోనా కట్టడికి అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు

**నెల్లూరు..**

జిల్లాలోని సరిహద్దులను అధికారులు మూసివేశారు. జిల్లాకు వచ్చిన 880 మంది హోం క్వారంటైన్‌కు తరలించారు. తమిళనాడు నుంచి నెల్లూరు వచ్చే తడ చెక్‌పోస్ట్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు కలెక్టర్ ఎంవీ శేషగిరిబాబు సమీక్షిస్తున్నారు. తడలోని టూరిజం హోటల్‌ను కరోనా క్వారంటైన్‌గా మార్పు చేశామని కలెక్టర్ తెలిపారు.

కరోనా పాజిటివ్ వ్యక్తికి నెగిటివ్‌గా నిర్ధారణ కావడంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అనుమానితులను వెంటనే చెక్ చేసేందుకు ర్యాపిడ్ మెడికల్ టీంను అధికారలు సిద్ధం చేశారు. ప్రేవేట్ కంపెనీల్లో పనిచేస్తున్న సిబ్బందిని కూడా థర్మల్ స్కాన్ చేసిన తర్వాతే అనుమతిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రకాశం..**

కరోనా పాజిటివ్ యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఒంగోలు పాజిటివ్ కేసు యువకుడి తల్లి, తండ్రి, చెల్లికి నెగిటివ్ రిపోర్ట్ వచ్చింది. ఒంగోలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల క్వారంటైన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పోల భాస్కర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తూ.. కింది స్థాయి సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారు.

## లాక్‌డౌన్ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

అమరావతి : లాక్‌డౌన్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ నెలలో పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని ముందుగానే ఈ నెల 29న అందిచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్నీ ఆదేశాలు జారీ చేశారు.

బియ్యంతో పాటు కేజీ కంది పప్పును ఉచితంగా అందించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జౌట్ సోర్సింగ్ సిబ్బందికి లాక్‌డౌన్ పిరియడ్‌కు వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. నిత్యావసర వస్తువుల పంపిణీకి ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

కూరగాయలు, గృహ అవసరాలు, పాలు, గుడ్లు, మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు, ఆక్వా, పశు గ్రాసం సరఫరా రవాణాకు అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.

**నలుగురు ఐఏఎస్‌ల బృందం ఏర్పాటు**

కరోనావైరస్ నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఆధ్వర్యంలో నలుగురు ఏఏఎస్‌ల బృందం ఏర్పాటు చేసింది. జవహర్‌రెడ్డి నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అలాగే ఐఏఎస్ అధికారులు ప్రద్యుమ్న, గిరిజా శంకర్, కార్తికేయ మిశ్రా, కన్నబాబులను వైద్య ఆరోగ్య శాఖకు అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## దేవాలయాల్లో సేవల నిలిపివేత ప్రైవేటు దేవాలయాలూ మూసివేత

**దేవాదాయ శాఖ డిప్యూటి కమిషనరు ఎన్. సుజాత**

విశాఖ సిటీః ప్రపంచాన్ని గడగడ లాడిస్తున్న కరోనా వైరస్ విజింభిస్తున్న నేపధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము లాక్ డౌన్ ప్రకటించిన కారణంగా విశాఖపట్నం జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలు భక్తులను దర్శనానికి అనుమతించరాదని దేవాదాయ శాఖ డిప్యూటి కమిషనరు ఎన్. సుజాత తెలిపారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికీ ప్రభుత్వ పరిధిలోనున్న దేవాలయాల్లో జాతరలు, కళ్యాణాలు, ఉత్సవములు అర్జిత సేవలు రద్దుచేసి భక్తులను దర్శనాలకు అనుమతించడం లేదని తెలిపారు. లాక్ డౌన్ కారణంగా జిల్లాలోనున్న ప్రభుత్వ ఆలయాలతో పాటు ప్రైవేటు దేవాలయాలు కూడా తప్పనిసరిగా ఈ సూచనలు పాటించాలని కోరారు. సూచనలు పాటించని దేవాలయాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం !

సబ్బవరం : సబ్బవరం మండలం లోని అమృతపురం గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. శనివారం రాత్రి ఆటో పై తీసుకెళ్ళి సూ రెడ్డిపాలెం శివార్లో ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. స్థానిక సీ .ఐ ఆర్ వి వి ఎస్ ఎస్ చంద్రశేఖర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అమృతపురం గ్రామానికి చెందిన బాలిక (15) సబ్బవరం లో ఒక షాపింగ్ మాల్ లో పని చేస్తుంది అయితే ఆమె విధులు ముగించుకొని శనివారం రాత్రి సుమారు ఏడు గంటల ప్రాంతంలో అమృత పురం వైపు వెళ్లే ఆటో స్టాండ్ వద్దకు వచ్చింది, అక్కడ ఆగి ఉన్న ఆటోను అమృపురం వెళుతుందా అని అడగగా అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వెళ్తుందని చెప్పడంతో ఆమె ఎక్కి కూర్చుంది అమృత పురం శివారు సూరెడ్డిపాలెం రోడ్డు లోకి ఆటోను మళ్ళించి కొండ వైపు తీసుకెళ్లడం గుర్తించిన ఆ బాలిక కేకలు వేయడానికి ప్రయత్నించింది అరిస్తే చంపేస్తానని బెదిరించి ఊరి చివర ఖాళీగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్ళి అత్యాచారం జరిపాడు. ఈ సంగతి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చంద్రశేఖర్ రావు తెలిపారు బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం పట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు.

## ప్రతి మీడియంలో తెలుగు తప్పని సరి

అమరావతి : రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమలు చేయాలని సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటి నుండి ఆరవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం అమలు చేయాలని, ప్రతి మండలానికి ఒక తెలుగు మీడియం స్కూల్ కొనసాగించాలని నిర్ణయించింది. తెలుగు మీడియం చదవాలనుకునే పిల్లల కోసం మండలానికి ఒక తెలుగు మీడియం స్కూలును ఏర్పాటు చేయనుంది. ఉర్దు, ఒరియా, కన్నడ, తమిళ మీడియం స్కూళ్లను యథాతథంగా కొనసాగిస్తూ ప్రతి మీడియం స్కూల్‌లోనూ తెలుగును తప్పనిసరి చేయాలని ఆదేశాలిచ్చింది.

స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు బస్సు ఛార్జీలు కూడా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# విదేశీయులు ఎవరైనా వస్తే ముందుగా క్వారంటైన్ హోంకు స్వచ్ఛందంగా తరలి రావాలి



**మొదటి పేజీ తరువాయి**

నుండి శ్యాంపిల్స్ సేకరించి వైరాలజీ ల్యాబ్‌కు పంపి నెగిటివ్ రిపోర్టులు వచ్చిన వారిని ఇంటికి పంపేస్తున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్‌లో విమ్స్ ఆసుపత్రిని ఐసోలేషన్ కోసం వాడుకోవచ్చునని తెలిపారు. క్వారంటైన్ కోసం విమ్స్, ఆంధ్రామెడికల్ కళాశాల, గాయత్రి, గీతం, తదితర వాటిని వినియోగించుకోవచ్చునని చెప్పారు. అవసరమైతే ఇంజనీరింగ్ కళాశాలలను వినియోగించుకోవచ్చునని సంబంధిత యాజమాన్యాలు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉగాది పండుగను ఎవరి ఇళ్లల్లో వారు చేసుకోవాలని, నిత్యవసర సరుకులు అమ్మే షాపులు తెరిచే ఉంటాయని చెప్పారు. ప్రజలు ఎక్కడా గుంపులుగా ఉండరాదన్నారు. జనతా కర్ఫ్యూను విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కరోనా వైరస్ నియంత్రణకు వైద్యులు, పోలీసులు, అధికారులు చేస్తున్న కృషికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, విమ్స్ సంచాలకులు డా. సత్య వర ప్రసాద్, డా. భవాణి ప్రసాద్, తహసిల్దార్ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు క్వారంటైన్‌లో ఉన్నవారిని పరిశీలిస్తున్న వైద్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్వారంటైన్ వార్డులో ఉన్నవారికి టి.వి., బుక్స్ ఏర్పాటు చేయాలని విమ్స్ సంచాలకులను ఆయన ఆదేశించారు.

విమ్స్ సంచాలకులు డా. సత్య వర ప్రసాద్ మాట్లాడుతూ క్వారంటైన్ వార్డులో టి.వి., వై.ఫై. ఏర్పాటు చేయడమైనదని, సిమ్‌లు సరఫరా చేసినట్లు ఆయన మంత్రికి వివరించారు. క్వారంటైన్‌లో ఉన్నవారికి జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు ఉంటే అలాంటి వారిని కె.జి.హెచ్.కు తరలిస్తామని చెప్పారు. మంచి ఆహారం ఏర్పాటు చేయాలని, అవసరమైతే హోటల్స్ తెప్పించాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రికి ఏ మైనా అవసరమా అని మంత్రి అడుగగా శానిటేషన్, సెక్యూరిటీ మేన్ పవర్ కావాలని సంచాలకులు చెప్పారు. వెంటిలేటర్స్ సరఫరా చేయాలని, ప్రస్తుతం 20 వెంటిలేటర్స్ ఉన్నాయని, ఐ.సి.యు.కి ఎనస్థీయన్, పల్మనాలజిస్టులు, స్టాఫ్ నర్సులు, ఎనస్థీయా టెక్నీషియన్ అవసరమవుతుందని డా. సత్యవర ప్రసాద్ మంత్రికి వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, విమ్స్ సంచాలకులు డా. సత్య వర ప్రసాద్, క్వారంటైన్ వార్డు కు సంబంధించి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కారోన వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కల్గి ఉండాలి



సింధియా/ములగాడ: ప్రపంచాన్ని వణికిస్తున్న కారోన వ్యాది పట్ల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని జోన్-4 జెడ్సీ .సింహాచలం ప్రజలకు చూచించారు. సోమవారం పారిశ్రామిక ప్రాంతంలోని 60, 61వ వార్డులలో పర్యటించారు. వ్యాధి పట్ల సిబ్బంది అనుసరిస్తున్న విధానంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చిన వారు ఇంటికే పరిమితమవ్వాలని, 14 రోజులపాటు బయటకు రావద్దని చూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలు నడుచు కోవాలని, లాక్ డౌన్ పాటించాలని హెచ్చరించారు. అత్యంత అవసరం అయితే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. జోనల్ కమిషనర్ వెంట శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాక్ డౌన్ నిబంధనలు పాటించవలసిందే

**ఎక్కడికక్కడ ఆటోలు , పయివేట్ వాహనాలు నిలిపివేసిన పోలీసులు**





కంచరపాలెం : ప్రజలు తప్పగ లాక్ డౌన్ నిబంధనలు పాటుంచాల్సిందేనని కంచరపాలెం సి.ఐ కృష్ణరావు స్పష్టం చేసారు ... ఈమేరకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటినుండి ఈనెల 31 వ తేది వరకు లాక్ డౌన్ ప్రకటించిన సందర్భంగా కంచర పాలెం , ఊర్వశి కూడలి తదితర ప్రాంతల్లో సోమవారం ఉదయం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ... నిత్యవసర వస్తువులు విక్రయించే షాప్‌లు మినహా రహదారిపై వ్యాపారాలు సాగిస్తున్న దుకాణాలను మూసివేయించారు . ముఖయంగా ప్రజలు గుంపులుగ సంచరించడం ప్రమాదకరమని సూచించారు . ప్రజలు లాక్ డౌన్ నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు ....

**ఎయిర్ పోర్ట్ జోన్ పరిధి ...**

లాక్ డౌన్ సందర్భంగా కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ కృష్ణరావు నేతృత్వంలో కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ , ఎయిర్ పోర్ట్ జోన్ లాండ్ ఆర్డర్ పోలీసు ల సంయుక్తంగా ఆర్ .అండ్ .బి కూడలి , ఎన్ .ఏడీ కూడలి మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు .. రహదారులపై లాక్ డౌన్ నిబంధనలు పాటించకుండా తిరుగుతున్న ఆటోలు టూరిస్ట్ వాహనాలను నిలిపివేసారు.

నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న పలు వాహనాలను స్టేషన్ కు తరలించి వాహనాల్లో ప్రయాణికులకు ఆవాహన కల్పించి ఇళ్లకు పంపించారు ....

# లోకం సుభిక్షంగా ఉండాలి



విశాఖపట్నంః ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ వలన యావత్తు ప్రజానీకం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శాస్త్రాల్లో సూచించిన విధంగా మహా శీతల మహామంత్రాన్ని ఉచ్చరిస్తూ జపాన్ని గావించి లోక శ్రేయస్సుకై ధారబోశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాయత్రి మహా మంత్ర జప తర్పణ హోమంతో పాటు రుద్రాభిషేకము తాము ఇప్పటికే నిర్వహించామని అన్నారు .అలాగే పూర్వీకుల చేత సూచించ బడ్డ విధంగా పలు పూజలు చేశామన్నారు. పూర్వంలో గ్రామాల్లో పట్టణాల్లో ప్రబలే ప్లేగు కలరా మసూచి మున్నగు భయంకర రోగాలు ప్రకోపించినప్పుడు గ్రామాల్లో ఆయా వ్యాధులు మరొకరికి అంటకుండా మహా శీతల మహామంత్రాన్ని రుత్వికులు జపించేవారిని అన్నారు.

అదే రీతిలో తాము కూడా లోక సంరక్షణార్థం ఈ యొక్క మహామంత్రాన్ని జాపిస్తున్నట్టుగా స్పష్టం చేశారు.

## రవాణా శాఖలో నిలిచిన సేవలు




కంచరపాలెం : ఆర్ .అండ్.బి కూడలి వద్ద రవాణా శాఖలో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈమేరకు లాక్ డౌన్ సందర్భంగా సోమవారం ఉదయం రవాణా శాఖ కార్యలయాన్ని పూర్తిగా ముసివేశారు. గతంలో ఎల్ .ఎల్ .ఆర్ , శాశ్వత లైసెన్స్ సేవలను నిలిపి వేసినట్లు ప్రకటించిన అదికారులు నేటి నుండి ఈనెల 31 వ తేది వరకు ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన సందర్భంలో ఆన్ లైన్ సేవలను నిలిపివేసినట్లు తెలుస్తుంది.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం

దేవరాపల్లి : భగత్ సింగ్,సుఖ్ దేవ్,రాజ్ గురుల బలిదానం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని ప్రజాసంఘాలు నాయకులు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని సి ఐ టి యు కార్యాలయంలో సోమవారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి సీహెచ్ రాజు మట్లాడారు. మార్చి 23 భగత్ సింగ్,సుఖ్ దేవ్,రాజ్ గురు అమరులైన రోజు అన్నారు. మన దేశాన్ని ,రాజ్యాంగాన్ని మతోన్మాదుల శక్తుల నుండి పరిరక్షించుకోవాలని సమైఖ్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలిసి కట్టుగా కదలాలని ప్రతిజ్ఞ చేశారు.

# కోవిడ్-19 నియంత్రణకు సకల చర్యలు

## జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ



నర్సీపట్నం : జిల్లా పరిధిలో (కోవిడ్-19)కరోనా వైరస్ సంబంధించి వివిధ ప్రభుత్వశాఖలతో కో-ఆర్డినేషన్ చేయుటకు నోడల్ ఆఫీసర్ గా కె.ప్రవీణ్ కుమార్ డీఎస్పీ డిటిసిని, క్షేత్రస్థాయిలో పని చేయుటకు ప్రత్యేకబృందాలను, అధికారులను నియ మించడం జరిగిందని, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఐపీఎస్., తెలిపారు. షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, బార్స్ మొదలైనవి మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందున అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ఎస్.హెచ్.వో లు తమతమపరిధిలో అమలు అయ్యేవిధంగా చూడాలని తెలిపారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 31వ తేదీ వరకు లాక్ డౌన్ ప్రకటించినేపథ్యంలో ప్రజలు తప్పనిసరి అయితేనే బయటకు రావాలని, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు సమూహంగా తిరగరాదని, వాహనాలు కూడా అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు తీయాలని ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు ప్రజలనుండి వచ్చే డయల్ -100 కాల్స్ మరియు వివిధ మార్గాలద్వారా వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు తెలియపరచి, తగినచర్యలు తీసుకునే విధంగా జిల్లా ఎస్పీ అనకాపల్లి, నర్సీపట్నం లోని కన్యథియేటర్ జంక్షన్, స్టేట్ బ్యాంక్, ఆబిద్ సెంటర్, నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి అధికారులకు సమాయత్తం చేసి ఉత్తర్వులు జారీ చేశారు.

## భగత్ సింగ్ బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకం

**సిపిఎం కార్యాలయం వద్ద ఘనంగా భగత్‌సింగ్ 89వ వర్ధంతి**



విశాఖ సిటీ : (కోవిడ్ -19) ప్రపంచ వ్యాప్తమైన నేపథ్యంలో బహిరంగ సభలకు గాని భారీ సంఖ్యలో జన సమీకరణకు గాని, పూనుకోరాదని, సముచిత రీతిలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురులకు నివాళులర్పించాలని సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన విజ్ఞప్తి నేపథ్యంలో విశాఖ జగదాంబలో గల సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభ జరిగింది. భగత్‌సింగ్ చిత్రపటాన్ని పూలమావేసి నివాళ్లులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ విరోచితంగా బ్రిటీష్ కి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న ఆశయాలను, హక్కులను గత కాంగ్రెస్ గాని నేటి బిజెపి ప్రభుత్వం తుంగల్లో తొక్కుతున్నాయి. ప్రభుత్వాల విధానాల ఫలితంగా దేశంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, పేదరికం, దోపిడి, అవినీతి, నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. హక్కులపై తీవ్రమై భంగం కలుగులుందని అన్నారు.

ఒకవైపు సిఎఎ/ఎన్‌పిఎ/ఎన్ఆర్‌సి కి వ్యతిరేకంగా మరింత లోతుగా, విస్తృతంగా ప్రతిఘటన పెరుగుతూంటే, ఇంకోవైపు మోడీ ప్రభుత్వం అధిక శాతం ప్రజల కష్టాలను ఇబ్బడి ముబ్బడి చేసే విధంగా, దోపిడీని తీవ్రం చేసే విధానాలను అమలు చేస్తోంది. ఆర్థికమాంద్యం కమ్ముకొస్తుంటే ఇంకోపక్క జాతి సంపదను, ఆస్తులను, ప్రభుత్వ రంగాన్ని ప్రజాధనాన్ని కొల్లగొట్టే పనిలో విదేశీ, స్వదేశీ కార్పొరేట్లు మునిగితేల్తున్నాయని అన్నారు. దీనికితోడు కార్మిక సంస్కరణ పేరుతో శ్రామిక ప్రజల హక్కులపై దాడి జరుగుతోంది. ప్రజాతంత్ర హక్కులను, పౌర హక్కులను కాలరాస్తున్నారు. ఏ రూపంలో నిరసన తెల్పినా దానిని దేశద్రోహంగా పరిగణిస్తున్నారు. హేతుబద్ధత, విచక్షణ లేకుండా పోతోంది. ప్రస్తుత దాడులకు వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి ప్రజా హక్కులను పరిరక్షించుకోవడం అవసరం. ఈ హక్కులను గ్యారంటీ చేసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అవసరం. ఆర్థిక దాడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను, లౌకిక ప్రజాతంత్ర పునాదులను పరిరక్షించుకునే పోరాటాలను మిళితం చేయాలన్నారు. ఈ పోరాటాలు ప్రజల రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే దిశగా కూడా సాగాలని, అందుకోసం ప్రజల సమైక్యతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని కె.లోకనాథం పిలుపునిచ్చారు. మన దేశాన్ని, రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి పరిరక్షించుకుని సమైక్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూని ఆ దిశగా మనం సాగిస్తున్న పోరాటాలను, కృషిని ముమ్మరం చేయాలన్నారు.

అప్పుడే భగత్‌సింగ్ ఆశయాలకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు జివిఎన్ చలపతి, నగర నాయకులు వై.రాజు, సుబ్బారావు, జి.సుబ్బారాజు, అప్పలరాజు, నరసింగరావు,తదితరులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆహారం విషతుల్యమైతే..!?

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.

# కరోనా ప్రబలకుండా ముందస్తు చర్యలు

## రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్




శ్రీకాకుళం: కరోనా వైరస్ ప్రబలకుండా ముందస్తు చర్యలను చేపట్టడం జరిగిందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కరోనా ప్రత్యేక వార్డును మంత్రి జిల్లా కలెక్టర్ జె.నివాస్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ యంత్రాంగం పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నదన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ప్రజలకు స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. యావత్ ప్రపంచం భయాందోళనతో వున్నదని. చైనాలో ప్రారంభమై, ఇటలీని కబళించి వేస్తున్నదని, ముందస్తు చర్యలలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరగిందన్నారు. కరోనా వ్యాధి విదేశాల నుండి వచ్చిన వారి వలన సంక్రమించడం జరుగుతుందని, వ్యాధి బారిన పడిన వారికి వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన వైద్య సేవలను అందించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ఆరు కేసులు వచ్చాని ఇందులో ఒక కేసును నయం చేయడం జరిగిందని చెప్పారు. ప్రజలు సహకరించాలని, ఇంటిలోనే ఎక్కువగా వుండి వ్యాధి ప్రబల కుండా సహకరించాలన్నారన్నారు. జిల్లాలో నాలుగు అనుమానిత కేసులు రాగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఒక కేసు నెగిటివ్ గా తేలినట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, జిల్లాలో లాక్ డౌన్ కి ఆదేశించా మని తెలిపారు. నిత్యావసర సరకుల దుకాణాలు, రైతు బజార్ వంటి ప్రజలకు అవసరమైనవి తెరచి వుంచడం జరిగిందన్నారు. నాన్ కమర్షియల్ దుకాణాలను మూసి వేయడం జరిగిందన్నారు. జిల్లాలో 259 మందిని క్వారంటైన్ లో వుంచామన్నారు. వారిని ఐసోలేషన్ లో వుంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రతీ నియోజకవర్గంలోను క్వారంటైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో స్క్రీనింగ్ టెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. వైన్ షాపులు, మాల్స్ మూసి వేయడం జరిగిందన్నారు. ప్రజలకు నిత్యావసర సరకులు అందుబాటులో వుంచడానికి గాను నిత్యావసర సరకుల దుకాణాలకు అనుమతించామన్నారు. ప్రతీ జిల్లాకు 50 వేల సానిటేషన్ మాస్కులను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిలో వుండి సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరెంటెండెంట్ ఆర్.ఎన్.అమ్మి రెడ్డి, జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.చెంచయ్య, ఆర్.ఎం.ఓ డా.ఎ.హేమంత్ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. కె.కృష్ణమోహన్, , డా.సునీల్ నాయక్, డా.మహంతి తదితరులు పాల్గొన్నారు.

# 144 సెక్షన్ ఉల్లంఘించిన జీవీఎంసీ అధికారి...

- రౌడీ షీటర్‌తో చెట్టాపట్టాలు
- కరోనా వైరస్‌పై అవగాహన కలిపించవలసిన అధికారే దారి తప్పిన వైనం.
- తుంగలోకి తొక్కిన సీఎం ఆదేశాలు
- జీవీఎంసీ జోన్ వన్ కమిషనర్ పై స్థానిక ప్రజల ఆగ్రహం
- స్థానిక పోలీసుల చర్యలు శూన్యం
- చర్యలు తీసుకోని జిల్లా యంత్రాంగం



మధురవాడ : ప్రపంచాన్నే అతలాకుతలం చేసి డేంజర్ బెల్స్ మోగిస్తున్న కరోనా మహమ్మారి తో ప్రజలు ప్రాణాల కోసం పోరాడుతుంటే మరో వైపు విశాఖ గ్రేటర్ జీవీఎంసీ జోన్ 1 జోనల్ కమిషనర్ రాము అందుకు బిన్నంగా రొండో దశలో వున్నా కరోనా వైరస్ విజృంభించే విధంగా వ్యవరించడంతో ప్రజలు సమాలోచనలో పడ్డారు. మహా విశాఖ 5 వ వార్డు పరిధి మారికవలస ప్రాంతంలో వైసీపీ స్థానిక ఎన్నికల్లో పోటీల్లో వున్నా అభ్యర్థులు తో కలసి జోనల్ కమిషనర్ పర్యటన స్థానికంగా చర్చాంశనీయంగా మారింది.వివరాల్లోకి వెళ్తే రోజురోజుకి విజృంభిస్తున్న కరోనా వైరస్ పై రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భేకాతురు చేస్తూ నియమ నిబంధలను తుంగలో తొక్కి 144 సెక్షన్ అమల్లో ఉండగా సుమారు 20 కి పైగా కలిగిన జనసంద్రంలో విచ్చల విడిగా మాస్కులు ధరించకుండా జోన్ వన్ బి రాము పర్యటించడం అందులోను ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తూ స్థానిక ఎన్నికల అభ్యర్థులతో కలిసి పర్యటించడంపై ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.

ఓ పక్క ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ను ప్రకటించి అత్యవసర సమయంలో తప్ప ప్రజలందరూ వీధుల్లోకి రావద్దని, చుట్టూవున్న పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని అలాగే ప్రజల ప్రాణాలను కాపాడే భాద్యత అధికారులు చూడాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన అందుకు బిన్నంగా జోనల్ కమిషనర్ రాము లాంటి వారు వ్యవరించడం చాల బాధాకరం.

సంబంధిత అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలిని ప్రజా సంఘాలు కోరుతున్నారు.

### రౌడీ షీటర్ పై నిఘా ఎక్కడ...

### బైండ్వార్ చేసిన రౌడీయిజం

మధురవాడ మాజీ కార్పొరేటర్ గాడి తప్పుడు. సాక్షాతూ అధికారులతో చెట్టాపట్టాలేసుకుని మరి తిరుగు ఎన్నికల మగ్గు కోసం పథకాలు, ప్లాన్లు రచిస్తున్నారు. జిల్లా మంత్రి, ఇంచార్జ్‌ల అండతో రెచ్చిపోతున్నాడు. స్థానిక పోలీసులు కూడా సరైన దృష్టి సారించడం లేదు. అధికారి పార్టీ నేత కావడంతో అడ్డు అదుపు లేకుండా చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకుంటూ దర్జాగా వ్యవహరిస్తున్నాడు. 144 సెక్షన్ ఉన్నప్పుడు స్థానిక పోలీసులు రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉండాలి. కానీ పిఎం పాలెం పోలీసులు దృష్టి పెట్టడం మానేశారు. కళ్ల ముందే ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న పట్టించుకున్న దాఖలాలు లేవు.ఇప్పటికైనా రౌడీల పై గ్యాంగ్ల పై కఠినమైన నిఘా ఉంచి.. కరోనా వైరస్ పై అవగాహన ప్రజల్లో తేవాలని, కరోనా పేరు చెప్పి పార్టీల పేరున ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకోవాలి 5 వార్డు ప్రజలు జిల్లా కలెక్టర్, పోలీసుకమిషనర్ ను కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఒక రోజు వేతనం జమ చేస్తాం

- సచివాలయ ఉద్యోగులకు 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ అమలు

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి



అమరావతి: కరోనా నియంత్రణ చర్యల కోసం ఒక రోజు వేతనాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేస్తామని ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కరోనా నియంత్రణ చర్యల్లో ఉద్యోగులందరం పాల్గొంటున్నామని పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులకు 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ అమలు చేస్తున్నామని చెప్పారు. రవాణా సదుపాయాలు లేనందున ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని కోరారు. రవాణా సదుపాయం ఉన్న ఉద్యోగులందరం సచివాలయానికి వచ్చి పని చేస్తున్నామని వెల్లడించారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు వాయిదా వేసే అవకాశాలను పరిశీలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆర్డినెన్స్ ద్వారా బడ్జెట్‌ను ఆమోదించే అవకాశాలను పరిశీలించాలని వెంకట్రామిరెడ్డి సూచించారు.

# దెబ్బతిన్న రంగాలకు భారీ ప్యాకేజీ?



న్యూఢిల్లీ : కరోనా వైరస్‌తో దెబ్బతిన్న రంగాలకు కేంద్రం తీపి కబురు అందించనుందా? అంటే అవుననే అంటున్నాయి అత్యున్నత వర్గాలు. కరోనా వైరస్‌తో భారీగా దెబ్బతిన్న రంగాలకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే భారీ ప్యాకేజీ ప్రకటించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కొన్ని రోజులుగా కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా కోరలు చాచిన విషయం తెలిసిందే. దీంతో ఆర్థిక రంగంపై దీని ప్రభావం తీవ్రంగా పడింది. మన దేశంలో కూడా దీని ప్రభావం వివిధ రంగాల్లో విపరీతంగా పడింది. మన దేశంలో కూడా కరోనా ప్రభావంతో పెట్టుబడుల ఉపసంహరణ అధిక మొత్తంలో జరిగినట్లు సమాచారం. ఇది మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపింది. గత దశాబ్దంలోనే అతి తక్కువ సెన్సెక్స్ నమోదైంది. దీంతో అటు పెట్టుబడి వర్గాల్లోనూ, ఆర్థిక వర్గాల్లోనూ తీవ్ర ఆందోళన చెలరేగింది. దీంతో ఓ భారీ ఉద్దీపనను ప్రకటించి, ప్రజలకు ఊరటనివ్వాలని కేంద్రం ఓ అంచానకు వచ్చినట్లు సమాచారం.

కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించిన సమయంలో కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఓ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో వివిధ రంగాల్లో ప్రభావం ఎలా పడింది, ఏఏ రంగాలు ఎంతెంత నష్టపోయాయని తాము అధ్యయనం చేసి, కేంద్రానికి తగిన సూచనలు ఇస్తామని ఆ కమిటీ పేర్కొంది. కరోనాను ఎదుర్కోడానికి వివిధ వర్గాల నుంచి విరాళాలను సైతం స్వీకరిస్తున్నామని స్వయంగా సీతారామన్ ప్రకటించిన విషయం విదితమే.

# నిత్యావసరకులు సక్రమంగా అందేటట్లు చూడాలి

శ్రీకాకుళం: జిల్లాలో నిత్యావసర సరుకులపై పిర్యాధులకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఇప్పటికే కరోనా వ్యాధిపై సమాచారానికి కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నామని, దీనితోపాటు నిత్యావసర సరుకులపై పిర్యాధు చేయుటకు, సాధారణ సమస్యలపై తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టుటలో భాగంగా వ్యక్తిగతంగా ఆర్జీలనుగాని ఎటువంటి కాగితాలను గాని తీసుకోవడం లేదని పేర్కొంటూ సమస్యలు ఉన్న వ్యక్తులు తమ పిర్యాధులను కంట్రోల్ రూమ్ లకు తెలియజేయాలని సూచించారు.

# లాక్ డౌన్ కు సహకరిద్దాం



గాజువాక : కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని, భావితరాల కోసం, మెరుగైన ఆరోగ్యం కొరుకు మనమందరం లాక్ డౌన్ కి సహకరిద్దామని వైకాపా నేత దొడ్డి రమణ పిలుపునిచ్చారు. సోమవారం వార్డు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కరోనా అనే మహమ్మారి ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న నేపథ్యంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఈ నెల మార్చి 31వ తేది వరకు దేశంలో లాక్ డౌన్ ప్రకటించడం జరిగిందని,ఈ నేపాధ్యంలో 76వ వార్డు ప్రజలు అందరూ ఇంట్లోనే ఉండి మహ్మారి కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని, భావితరాల కోసం, మెరుగైన ఆరోగ్యం కొరుకు ప్రజలందరూ లాక్ డౌన్ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# భారత్ కి సెల్యూట్

## భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం : ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ ( కోవిడ్ - 19 ) ని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు జనతా కర్ఫ్యూలో పాల్గొని మనవంతు సహకారం అందించినందుకు భీమునిపట్నం ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేసు కుంటున్నట్లు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ భారత దేశంలో 75 జిల్లాలు లాక్ డౌన్ ప్రకటించి పూర్తిస్థాయిలో కరోనా మహమ్మారిని అంతమొందించడానికి కంకణం కట్టుకున్నారని, అందులో ఆంధ్రప్రదేశ్ నుండి విశాఖపట్నం జిల్లా కూడా ఉండడంతో జిల్లా ప్రజలందరూ ఈనెల 31వ తారీఖు వరకు పోలీస్ వారికి, జి.వి.ఎమ్.సి. సిబ్బందికి సహకరించి, అవసరం అనుకుంటే బయటకు వెళ్లి ఎక్కువ సమయం ఇంట్లో ఉండటానికే పరిమితం కావాలని దీనివలన మన డాక్టర్లు మనకోసం శ్రమిస్తున్న శ్రమకు ఫలితం దక్కుతుందని, అప్పుడే కరోనా మహమ్మారిపై 100 శాతం విజయం సాధించడం జరుగుతుందని, అందరూ సహకరించాలని కోరుతున్నానని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి. చేతులను మోచేయి వరకు రోజుకు 7 లేక 8 సార్లు సానిటైజేషన్ తో శుభ్రశీ చేసుకోవాలని, జ్వరం, జలుబు, దగ్గు వచ్చేటప్పుడు దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కరోనాను జాతీయ విపత్తుగా గుర్తించిన యెడల వైరస్ ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే బాగుంటుందని భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావుకు గంటానూకరాజు విన్నవించారు.

# డేంజర్ బెల్స్: లాక్‌డౌన్‌ను సీరియస్‌గా తీసుకోండి

- విధిగా ఆరోగ్య సూత్రాలు పాటించండి
- లాక్‌డౌన్‌పై నిర్లక్ష్యం పనికిరాదు
- ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని పాటించాలి
- ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తున్న కరోనా మహమ్మారి దేశంలో డేంజర్ బెల్స్ మోగిస్తోంది. సోమవారం నాటికి దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 430కి చేరుకుందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరణాల సంఖ్య ఎనిమిదికి చేరింది. మరోవైపు లాక్ డౌన్ అమలుపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ట్విటర్ వేదికగా అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విధించిన లాక్‌డౌన్ పట్ల నిర్లక్ష్యం వద్దంటూ ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందరూ విధిగా ఆరోగ్య సూచనలు పాటించాలని సూచించారు. లాక్‌డౌన్‌పై నిర్లక్ష్యం పనికిరాదు. దీన్ని ఎందుకు ప్రకటించామో గుర్తించాలి. లాక్‌డౌన్‌ను తీవ్రంగా పరిగణించి ప్రతి ఒక్కరూ విధిగా లాక్‌డౌన్ నియమాలు పాటించాలి. దీన్ని అందరూ అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని పాటించాలని మోదీ ట్వీట్ చేశారు. మనల్ని మనం రక్షించుకోవడానికే లాక్‌డౌన్ పాటించాలని మోదీ పేర్కొన్నారు. మరోవైపు మహమ్మారి ప్రభావం నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థను అంచనా వేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ అన్ని పరిశ్రమ సంస్థలతో సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు లాక్‌డౌన్ పట్ల కఠినగా వ్యవహరించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

కాగా దేశవ్యాప్తంగా దాదాపు 80 జిల్లాల్లో లాక్‌డౌన్ విధిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆయా రాష్ట్రాల్లో లాక్‌డౌన్ మార్చి 31వరకు ఇది కొనసాగనుంది. అన్ని మెట్రో, రైళ్లు, ఇతర రవాణా సౌకర్యాలు మార్చి 31 వరకు నిలిపివేయగా, అత్యవసర సరుకులు, మందుల కొరత రాకుండా ఆయా ప్రభుత్వాలు సంబంధిత చర్యలను తీసుకుంటున్నాయి. ముఖ్యంగా డెయిరీ, కిరాణా షాపులు, పెట్రోల్ పంపులు లాంటి అవసరమైన సేవలు మాత్రమే ప్రజల సౌలభ్యం కోసం తెరిచి ఉంటాయి. ఈ ఆంక్షల ప్రభావం పడకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం కూడా ప్రకటించాయి.

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

బిజినెస్ ఆఫర్
అవగాహన కోసం రాజమండ్రి వచ్చి రూ.1650లతో కొన్నవారికి, కొనిపించిన వారికి బహులాభాల అపూర్వ అవకాశం.
9393068546, 6300172408

# రబీ వరికి ఆకుముడత బెడద

గొలుగొండ : రబీ వరికి తెగుళ్లు బెడద వెంటాడుతోంది. పంట పొట్ట దశలో విప్పలపాలెం, గాదంపాలెం, అమ్మపేట, కొత్త మల్లంపేట ప్రాంతాల్లో ఆకుముడత ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ ఏడాది మండలంలో 400 ఎకరాల్లో వరి వేశారు. బడ్డేరు గెడ్డ నుంచి నీరు పుష్కలంగా ప్రవహించడం వల్ల వరి పైరు తెగుళ్ల బారిన పడిందని రైతులు తెలిపారు. తెగుళ్ల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని ఎఒ మధుసూధనరావు తెలిపారు.

## రేవిడికి చెందిన బి.మోహన్‌కుమార్‌ను కరోనా టెస్టులకు చెస్ట్ ఆసుపత్రికి తరలింపు

భీమునిపట్నం: భీమిలి సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఇచ్చిన సమాచారం ప్రకారం భీమిలి మండలం రేవిడికి చెందిన బి.మోహన్‌కుమార్ కరోనా అనుమానితుడు విదేశాల నుంచి వచ్చాడు. ప్రస్తుతం వైజాగ్ చెస్ట్ ఆస్పత్రిలో టెస్టుకి పంపించారు.

# 31 వరకు కర్ఫ్యూ పొడిగింపు

## మద్దతు పలికిన వర్తక సంఘం

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా ఈనెల 31 వరకు కర్ఫ్యూను కొనసాగించాలని పుదుచ్చేరి ముఖ్య మంత్రి వి.నారాయణస్వామి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణా రావు లు పిలుపుమేరకు యానం వర్తక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. స్థానిక పరిపాలన అధికారి శివరాజ్ మీనా ఈ మేరకు వర్తక సంఘ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మందుల షాపులు, పాలు, కిరాణా, కాయగూరలు మాత్రమే సమయపాలన నిబంధనలతో అనుమతులు జారీ చెసా మన్నారు మిగిలిన షాపులు మూసివేయాలని కోరడంతో వర్తక సంఘం మద్దతు తెలిపింది ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ మహమ్మారిని వ్యాప్తి చెందకుండా నివారించేందుకు చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని జాగ్రత్తలు పాటించాలి పరిపాలనాధికారి శివరాజ్ మీనా పిలుపునిచ్చారు.

# ఇంటింటికి హోమియోపతి మందులు పంపిణీ


హోమియో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : కరోనా వైరస్ రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా తెలుగు యువత అధ్యక్షులు లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో మున్సిపాలిటీ 1, 2వ వార్డు ప్రజలకు ఇంటింటికి హోమియోపతి మందులను పంపిణీ చేస్తున్నారు. శనివారం ప్రారంభమైన ఈ కార్యక్రమం సోమవారం కూడా కొనసాగింది.

ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ హోమియోపతి మందులు రోగనిరోధక శక్తిని పెంచు తుందని, ప్రతి వ్యక్తి మూడు రోజుల పాటు పరగడుపున రోజుకి 5 పిల్స్ వేసుకోవాలని సూచించారు. రెండు వార్డుల కలిపి 6వేల మందికి సుమారు రూ.50వేల రూపాయలు ఖర్చుతో ఈ హోమియో మందులు అందజేసినట్లు మురళీ తెలిపారు. ప్రపంచ దేశాలను వణికిస్తున్న ఈ కరోనా వైరస్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి జాగ్రత్తలు తెలుపుతూ లాక్‌డౌన్ కారణంగా ప్రజలు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వరహాలదొర ఛారి టబుల్ ట్రస్టు చైర్మన్ హర్ష, వార్డు యూత్ పాల్గొన్నారు.


అక్కయ్యపాలెంనకు చెందిన 44వ వార్డు పేదలకు ఎ.కృష్ణ రామరాజు ఆధ్వర్యములో 100మందికి భోజనం సరఫరా చేశారు. ఆర్టీసీ రైల్వేస్టేషన్ సెంటర్‌లలో వున్న అనాధులకు భోజనం పంపిణీ చేశారు.

# కరోనా నివారణ కోరుతూ ధన్వంతరి జపం

భీమునిపట్నం : స్థానిక శ్రీ గాయత్రి జ్యోతిష్య నిలయంలో కరోనా నివారణ కోరుతూ ధన్వంతరి మాల జపాన్ని నిర్వహించారు. గాయత్రి ఉపాసకులు సుసరాపు కామేశ్వర శర్మ బృందం ఆధ్వర్యంలో ధన్వంతరి మాల జపం తో పాటు గాయత్రి జపం ఆదిత్య నవగ్రహ జపాలు నిర్వహించారు. పూర్తి స్థాయిలో నివారణ కోసం దేశంలోని ప్రజల యోగ క్షేమం కోరుతూ ఈ జపాలను నిర్వహించామని శర్మ చెప్పారు.

## ఈనెల 31 వరకు చోడవరం శాఖ గ్రంధాలయం మూసివేత

చోడవరం : చోడవరం పట్టణంలోని ఆపరా కోపరేటివ్ కాలనీలో గల గ్రంధాలయాన్ని ఈనెల 31 వరకు మూసి వేస్తున్నట్లు గ్రంథాలయాధికారిని ఎంఎస్ఎల్.జోగేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో కరోనా వైరస్ విస్తరిస్తున్న నేప ధ్యంలో రాష్ట్ర ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగినట్లు తెలిపారు.

## కరోనాపై పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక చర్యలు : మంత్రి మల్లాడి

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైనా యానాం నియోజక వర్గంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాది కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. 144 సెక్షన్ ఈ నేల 31వరకు కొనసాగనుంది.

పరిస్థితి తీవ్రత ఉండటంతో పుదుచ్చేరి లోని నాలుగు ప్రాంతాల అసుపత్రులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటుకు నిధులు ఇవాలని కోరటం జరిగిందన్నారు.

మనకోసం మనం చేసుకోవలసిన అవసరం అని ప్రజలు అందరు అను కోవాలని అన్నారు. యానాం, మహేలలో పరిస్థితులను సమీక్షిం చేందుకు ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమిన్చామన్నారు. జనత కర్ఫ్యూకు సహ కరించిన విధంగా ముందు రోజులలో యానాం నియోజక వర్గంలోని ప్రజలందరు సహకరించాలని కోరారు.

# ఎవరైనా వీధుల్లో తిరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు

## పరవాడ సిఐ రఘువీర్ విష్ణు



పరవాడ : ప్రజలు ఎవరైనా వీధులలోకి అనవసరంగా తిరిగితే చట్టపరమైన చర్యలు తప్పవనీ పరవాడసర్కిల్ ఇన్స్ పెక్టర్ రఘువీర్ విష్ణు తెలిపారు. సోమవారము పరవాడపోలీసు స్టేషన్లులో విలేఖర్లు సమావేశము నిర్వహిం చారు. ఈవిలేఖర్లు సమావేశంలో సిఐ రఘువీర్ విష్ణు మాట్లడుతూవిశాఖపట్నం సిపిఅదేశాలుమేరకు నగరంలో 144సెక్షన్ అమలలో వున్నందున ప్రజలుఎవరు వీధులలోకి అనవసరంగా రాకూడదు అని తెలిపారు. పెండ్లి, పేరంటాలు, ఊరేగింపులు మరియు ఉత్సవాలు నిషేధించడమైనది అని తెలిపారు. కూరగాయాలు, పాలు నిత్యవసర వస్తువులును తీసుకువెళ్ళే వాహనాలను మాత్రమే అనుమతిస్తామనీ అలాగే పార్మసిటిలో పనిచేయు కార్మికులు కొరకువెళ్ళే కంపెనీ వాహనాలుకు, పెట్రోలియం కంపెనీ వాహనాలుకు అనుమతిఇస్తామనీ అన్నారు.మండలములో గల దుకాణాలు అన్ని బంద్ చేయవల్సినదిగా విజ్ఞప్తి చేసారు. ప్రజలు ఎవరైనా అనవసరంగా తిరిగినా వాహనాలు నడిపుతూ అకారణంగా, అకతాయిగా తిరిగితే వారుఎంతటివారైనా చట్ట పరమైన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. ఈనెల 31వ తేదివరకు ఈఉత్తర్వులు అమల్లో ఉంటాయనీతెలిపారు. విదేశాలు నుండి ఎవరువచ్చినా వెంటనే పోలీసుశాఖ, అరోగ్యశాఖ,రెవిన్యూశాఖవారికి ప్రజలు స్వచ్ఛందంగాసమాచారము అందజేయాలని కోరారు.

# వెదురుపల్లి-చమ్మచింత రోడ్డు నిర్మాణం పూర్తి


నిర్మాణం పూర్తయిన వెదురుపల్లి తారురోడ్డు

నాతవరం : మండలంలో వెదురుపల్లి - చమ్మచింత రోడ్డు పనులు ఎట్టకేలకు పూర్త యింది. మొన్నటి వరకు ఈ రోడ్డు అస్త వ్యస్తంగా ఉండేది. వర్షాకాలంలో బురద మయంగా మారడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెల కొనేది. విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. దీంతో 2018లో అప్పటి మంత్రి చింత కాయల అయ్యన్న పాత్రుడు వెదురుపల్లి తారు రోడ్డు నిర్మాణ పను లకు రెండు కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ నిధులు మంజూరు చేయిం చారు. కొన్నాళ్ల పాటు ఈ పనులు నత్తనడకన సాగాయి. ప్రస్తుతం పూర్తవ్వడంతో వెదురుపల్లి, గొలుగొండపేట తదితర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనతా కర్ఫ్యూ విజయవంతం



భీమునిపట్నం : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛందంగా జనతా కర్ఫ్యూలో భీమిలి, తగరపు వలసలలో ప్రజలు పాల్గొన్నారు. ఆది వారం ఉదయం 7గంటల నుంచి రాత్రి 9వరకూ ప్రజలు ఇళ్ళకే పరిమిత మయ్యారు. ఎప్పుడూ రద్దీగా ఉన్న భీమిలి, తగరపువలస ప్రాంతాలలో జనావాసం లేకుండా బోసి పోయింది. అదే విధంగా సాయంత్రం 5 గంటలకు ఇళ్ళ లోన ఉన్నవారందరూ తమ కుటుంబ సభ్యులతో కరోనా బాధితులకు ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సులు, అధికార యంత్రాంగం, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందిలకు చప్పట్లుతో కృతజ్ఞతలు తెలిపారు.



# హిందీ పరీక్షలలో చిన్నారి ప్రావీణ్యం

- ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో పరీక్షలు
- 13 సంవత్సరాల వయసులో షేక్ జాను రికార్డు
- అభినందించిన నేతలు, ఉపాధ్యాయులు

భీమునిపట్నం: స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో అక్టోబర్‌లో నిర్వహించిన హిందీ ప్రచార సభ చెన్నై వారి హిందీ పరీక్షలైన రాష్ట్రా, ప్రవీణ, భాషలో పరిక్షలలో షేక్ జాను పదమూడు సంవత్సరా ల వయసులో ఉతీర్ణత సాదించిందని వ్యస్థాపక అధ్యక్షుడు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. ఉతీర్ణత సాధించిన విద్యార్థినిని ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూక రాజు, వ్యస్థాపక అధ్యక్షుడు కె.ఎస్.ఆర్. కృష్ణారావు లు అభినందించారు.

# ఇతర ప్రాంతల నుండి వచ్చిన వారి వివరాలు తెలియపరచాలి

## ఎ.ఎన్.ఎంల ఇంటింట సర్వే ......



కంచరపాలెం : ఇతర ప్రాంతల నుండి వచ్చిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సర్వేలో తెలియజేయాలని సచివాలయం ఎ.ఎన్.ఎం అనిత తెలియజేశారు.

ఈ మేరకు జివియంసి 53వ వార్డు పరిధి మర్రిపాలెం, జ్యోతి నగర్ పార్వతి నగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. కరోనా వైరస్ ప్రబావం పై ఇంటింటా సర్వే చేపట్టినట్లు ఆమే వెల్లడించారు.

సర్వే లో భాగంగా ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి, విహార యాత్రలు ముగించుకుని వచ్చిన 7 గురిని అలాగే ఉపాధి నిమిత్తం ఇతర దేశాలకు వెళ్ళి తిరిగి వచ్చిన 12 మందిని గుర్తించి వారికి గృహ నిర్బంధ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. వారి కదలికలపై నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీసులు, వాలంటరీలు పాల్గొన్నారు.

# మాస్కులు ధరించి... ఉపాధి పని చేపట్టి

## - కరోనా పై యుద్ధం చేస్తున్న ఉపాధి కూలీలు



దేవరాపల్లి : ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్న కరోనా వైరస్ పై ఉపాధి కూలీలు, రైతు కూలీలు, పొలం పనులకు పోయే రైతులు యుద్ధం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు సూచించిన మార్గ దర్శకాలను పాటిస్తూ కరోనా అరికట్టేందుకు మాస్కులు ధరించి తమ పనులను తాము చేసుకుంటున్నారు. సోమవారం దేవరాపల్లి లోని శివారు ప్రాంతంలో జరిగిన పనులకు ఉపాధి కూలీలు మాస్కులు ధరించి బయలుదేరారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో స్వీయ నిర్బంధం కష్టతరమవుతుంది. అని భావించిన కూలీలు ఇతర పనులపై వెళ్లిన మాస్కు ధరించారు. మిగతా వారు విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మాత్రం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా యధావిధిగా విధులు నిర్వహించడం శోచనీయం.

**ప్రజా రవాణా వ్యవస్థ బంద్ :** ఏపీలో ఈ నెల 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించింది. దీని కారణంగా సోమవారం మండల కేంద్రం దేవరాపల్లిలో ప్రచార రవాణా వ్యవస్థ బంద్ అయింది.

ఆర్టీసి బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు పలు అవస్థలకు గురయ్యారు. ఆటో ని యదా విధిగా తిరిగాయి. అత్యవసర పనులు ఉన్నవారు. ద్విచక్ర వాహనాల ద్వారా వారి పనులను సాగించారు.

# జిల్లాలో ఉన్న మేజర్, మైనర్ తరహా పరిశ్రమలు తక్షణమే లాక్ డౌన్ చేయాలి

## - జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో ఉన్న మేజర్, మైనర్ తరహా పరిశ్రమలు లాక్ డౌన్ చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఉత్తర్వులు జారీ చేశారు. నోవల్ కరోనా వైరస్ నివారణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నాన్ ఎసెన్షియల్ కార్యాలయాలు, వర్క్ షాపులు గోడౌన్లు ఈ నెల 31వ తేదీ వరకు లాక్ డౌన్ గావించాలని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో మేజర్, మైనర్ ఫ్యాక్టరీ లు (వైద్య, ఫార్మా మరియు ఎసెన్షియల్ కమాడిటీస్ ఉత్పత్తి చేయు యూనిట్లు తప్ప ) అన్నియు తక్షణమే లాక్ డౌన్ గావించాలన్నారు.

ఉత్పత్తి రంగంలో ఉన్న వారు కొనసాగింపు కార్యక్రమం ఉన్నట్లైతే జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే ఉత్పత్తి కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే IPC 188 చట్టం ప్రకారం శిక్షార్హులన్నారు. పోలీసు, రెవెన్యూ, ఫ్యాక్టరీ శాఖల అధికారులు ఈ ఉత్తర్వుల అమలు కు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లాలో 12 క్వారంటైన్ కేంద్రాల్లో 2382 పడకలు సిద్ధం**

కరోనా ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టరు వినయ్ చంద్ తెలిపారు. జిల్లాలో 12 క్వారంటైన్ కేంద్రాలలో 2382 పడకలు సిద్ధం చేసినట్లు చెప్పారు. నిపుణుల బృందాలు నగరంలోని వివిధ ఆసుపత్రులు, కళాశాలలు పరిశీలించి కేంద్రాలను ఎంపిక చేశారని తెలిపారు. విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆస్పత్రిలో 400 పడకలు, ఆంధ్ర విశ్వవిద్యాలయం మెన్స్ హాస్టల్ లో 200, ప్రభుత్వ మెంటల్ కేర్ ఆస్పత్రిలో 90, కొమ్మాది గాయత్రి విద్యా పరిషత్ లో 90, ప్రాంతీయ కంటి ఆసుపత్రి లో 50, రుషికొండ గీతం వైద్య కళాశాలలో 364, గీతం ఆసుపత్రిలో 200, గీతం ఇంజినీరింగ్ కళాశాల లో 748, సంగివలస ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో 100, హనుమంతవాక డా. ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి లో 50, రుషికొండ ఏపీ టూరిజం రిషికొండ లో 50, అప్పుఘర్ వద్ద 40 మొత్తం 2382 క్వారంటైన్ పడకలను సిద్ధం చేశామని వివరించారు.

**జిల్లాలో 2000 ఐసోలేషన్ పడకలు సిద్ధం**

జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మొత్తం రెండువేల ఐసోలేషన్ పలకలను సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇప్పటికే 320 ఐసోలేషన్ పడకలు సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో 1680 పడకలు సిద్ధం చేయవలసిందిగా ఆదేశించామని పేర్కొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## భీమిలి సి.హెచ్.సి సూపరింటెండెంట్ డాక్టర్ దిద్దే సిద్ధార్థకుమార్



భీమునిపట్నం : కరోనా దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తముగా ఉండాలని భీమిలి సి.హెచ్. సి సూపరింటెండెంట్ డాక్టర్ దిద్దే సిద్ధార్థకుమార్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనతా కర్ఫ్యూ ఎలా చేశారో అదే విధంగా ప్రతీ ఒక్కరూ ఎవరికి వారే స్వచ్ఛందంగా గృహ నిర్బంధం లో ఉండాలని కోరారు. బయట ఎక్కడా తినకుండా, ఇంట్లోనే వేడిగా ఉండేవి తినాలని చెప్పారు. అంతేకాకుండా ఇంట్లో ఉన్నా కూడా ప్రతీ 15 నిముషాల కొకసారి చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. ఇంట్లో తుమ్ములు వచ్చిన కూడా మోచేతిని అడ్డుగా పెట్టుకోవాలని చెప్పారు. వేడి నీరు త్రాగాలని, చేతులు ముఖం పైకి వెళ్ళ నీయ కుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని, ఇంట్లో ఉన్న కూడా ఒకరికి ఒకరు మూడ గులు దూరంగా ఉండాలని సూచిం చారు. చల్లని ప్రదేశాలలో ఉండవద్దని తెలిపారు.

## భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి

# నివాళులర్పించిన సీపీఎం నాయకులు



అరకులోయ : భగత్‌సింగ్ స్వాతంత్ర్య సమర యోధుడు ప్రఖ్యాతి గాంచిన ఉద్యమ కారుడు భగత్ సింగ్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి యువతకు విజ్ఞప్తి చేస్తూ,భగత్ సింగ్,సుఖ్ దేవ్,రాజ్ గురు మార్చ్ 23 న అమరులైన రోజు సంద ర్భంగా సోమవారం అరకులోయ గిరిజన సంఘం భవనంలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి స్థానిక సిపిఎం నాయకులు వి.ఉమా మహేశ్వరరావు, మరియు ఎస్.ఎఫ్.ఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మరియు నాయకులు ప్రసాద్ రామన్న బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కరోనా వైరస్ పై

# అప్రమతంగా వుండాలి

కంచరపాలెం : ప్రజలు కరోనా వైరస్ పై అప్రమతంగా వుండాలని జివియంసి జోన్ -4 కమిషనర్ పి.సింహచలం పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ జోన్-4 పరిది 53 వ వార్డు మర్రిపాలెం, జ్యోతి నగర్ తదితర ప్రాంతల్లో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఆయన కరోనా వైరస్ పై స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ కొన్ని సూచనలు చేశారు. ముక్యంగా ప్రజలు గుంపు లుగా సంచరించరాదని అదేవిధంగా బయటకి వెళ్ళే సమయంలో ముఖానికి మాస్కులు ధరించాలన్నారు. అదేవిధగా ఎప్పటికప్పుడు చేతులు శుభ్రపరుచుకోవాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన స్వచ్ఛంద జనత కర్ఫ్యూ లో ప్రజలు బాగస్వాములు కావలని విజ్ఞ్యప్తి చేశారు. అనంతరం కరోనా వైరస్ బారిన పడ కుండా వుండేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిస్తు ముద్రించి కరపత్రాలను స్థానిక ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో శానేటరి ఇనస్పెక్టర్ రమణ, సచివాలయం వాలంటరీలు పెద్ద సంఖ్యల స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పర్యాటకులు లేక

# బొర్ర గుహలు వెలవెల

అనంతగిరి : మండల కేంద్రం బొర్రా గ్రామ పంచాయతీ పర్యాటక కేంద్రంగా పేరు ప్రఖ్యాతులున్న బొర్ర గుహలు పర్యాటకులకు లేక వెలవెల పోతుంది కరోనా వైరస్ దెబ్బకు బొర్రా గుహలు పర్యాటకులు రావడం లేదు బెంగాలీ వారు ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఎక్కువగా వచ్చేవారు కరుణ వైరస్ వలన పర్యాటకులు రావటం మానేశారు. కిరండోల్ రైలు వచ్చినప్పుడు పర్యాటకులు ఎక్కువమంది వచ్చేవారు కానీ ఇప్పుడు ఎవరు పర్యాటకులు రావడంలేదని అంటున్నారు. బొర్రా గుహలకు ఆదాయం పూర్తిగా పడిపోయింది.

## స్వచ్ఛంద నిర్బంధం పాటించండి

# కరోనాని జయించి హీరోలుకండి


- కరోనా నియంత్రణకు పోస్టర్లు, టిక్-టాక్, వాట్సాప్ సూక్తులు
- ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యం
- సామాజిక దూరం, పరిశుభ్రత పాటించండి
- వీ-టీమ్ చైర్మన్ వీరుమామ




విశాఖపట్నం : ప్రజలను ఇంటివొద్దనే ఉండాలని, ఇంట్లో ఉంటె మీరే హీరో కరోనాని జయిద్దాం అని రకరకాలుగా ప్రచారం కల్పిస్తున్న వీరుమామ వీ- టీమ్.

కరోనా వైరస్ భారత్‌లో విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో ఇంకా ప్రజలకు ఇంటి వద్ద ఉండటం ఎంత ముఖ్యమో తెలిచెప్పే విధముగా వీ-టీమ్ సంస్థ వీరుమామ ఆధ్వర్యంలో ఇంటి వద్దనుండి రకరకాలుగా చైతన్యం కల్గించే వాట్సాప్ సూక్తులు, వీడియోలతో స్ఫూర్తి కలిగించే విధముగా అందరికి తెలియచెప్పేలా చేస్తుంది. ఇప్పటికే సుమారు 100 రకరకాల ప్రచార పోస్టర్లను వాట్సాప్, టిక్ టాక్, యూట్యూబ్‌లలో పంపిస్తూ తమకున్న అందరి సహకారంతో చైతన్యం కల్గించడంలో తమ సిబ్బంది ఇంటి వద్ద నుండే ఎంతో శ్రమిస్తున్నారని, ఇప్పటికైనా అందరూ ఇంటికే పరిమితమై, ఈ మహమ్మారిని అరికట్టి హీరోలాగా ఉండాలని వీ-టీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం - మార్చి 24



**క్షయ వ్యాధి గురించి తెలుసుకుందాం:**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదిన జరుపుకోవడం జరుగుతుంది. ఈ దినోత్సవం సందర్భంగా ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కల్పించడం, ఈ వ్యాధి తీవ్రత ను తెలియచెప్పడం జరుగుతుంది. డా., రాబర్ట్ కాక్ అనే శాస్త్రవేత 1882 సం. లో వ్యాధికారక క్రిమిని (Mycobacterium Tuberculosis) కనుకొనడం జరిగినది. రెండు వారాలకు మించి జ్వరం, దగ్గు, నోటినుండి కళ్ళే (కఫం) పడటం, ఒక్కోసారి దగ్గినప్పుడు రక్తం కూడా పడడం, శరీరం బరువు తగ్గడం వంటివి వ్యాధి యొక్క ప్రధాన లక్షణాలు.

ఈ లక్షణాలు వున్న వారు దగ్గరలో వున్న టీ.బీ. పరీక్ష కేంద్రానికి DMC వెళ్ళాలి. టీ.బీ. అని నిర్ధారించడానికి కఫం పరీక్ష చేస్తారు. కఫంలో టీ.బీ. క్రిములు కనిపించకపోతే, ఎక్స్‌రే తీసి నిర్ధారిస్తారు. టీ.బీ. వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకుతుంది. అయితే శరీరంలో ఏ భాగానికైన సోకే అవకాశం ఉంది. ఈ వ్యాధి సాదారణంగా ఒకరి నుండి ఒకరికి గాలి ద్వారా సోకుతుంది.

సమాజంలో క్షయ వ్యాధి లేకుండా వుండాలంటే రోగి, వారి కుటుంబంలో వారికి, సలహాలు, సూచనలు, మందులు ఇచ్చేవారు కాకుండా సమాజంలో వుండే ప్రతీ వ్యక్తి వ్యాధిపట్ల అవగాహన ఏర్పరుచుకొని, ఒకరి నుండి ఒకరికి వ్యాధి సోకకుండా, ఒకవేళ సోకినా గాని సమగ్రమైన చికిత్స తీసుకోవటం కోసం ప్రయత్నించాలి. టీ.బీ. వ్యాధిని సమాజం నుండి పార్రదోలడానికి ప్రతివ్యక్తి నాయకుడిగా వ్యవహరించి, టీ.బీ. మీద యుద్ధం చేయాలి. మన ప్రధాని నరేంద్రమోది చాలా మార్లు టీ.బీ. గూర్చి ఆందోళన చెందుతూ దీన్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన సంగతి మీరు వినే ఉంటారు. అందువలన మీరు కూడా భాద్యత తీసుకుంటారని ఆశిస్తున్నాము.

**జాతీయ క్షయ నిర్మూలణ కార్యక్రమం:**
**విశాఖపట్నం జిల్లా**

- జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని విశాఖపట్నం జిల్లాలో ఏప్రిల్ 7, 2003 తేది నుంచి ప్రారంబించినారు.

- జిల్లాలో 24 ట్రీట్మెంట్ యూనిట్‌లు కలవు (16 మైదాన ప్రాంతంలో, 8 గిరిజన ప్రాంతంలో కలవు).

- ప్రతి ట్రీట్మెంట్ యూనిట్‌లో ఎయం .ఓ.టీ.సీ., ఎస్.టి.ఎస్., ఎస్.టి.ఎల్.ఎస్.ఎల్.టి. మరియు టి.బి.హెచ్.వి లు సేవలను అందిస్తునారు. - జిల్లాలో 67 కల్లె పరీక్షా కేంద్రాలు కలవు. ఇవి మైదాన ప్రాంతంలో 1లక్షజనాభాకు, గిరిజన ప్రాతంలో 50 వేలు జనాభాకు సేవలు అందిస్తునారు.

- డి.టి.సి., కె.జి.హెచ్., నర్సీపట్నం ,అనకాపల్లి, పాడేరు లలో జదీహూలు మెషిన్ ద్వా ర కఫం పరీక్షయే కాకుండా శరీరంలో ఇతర భాగాల నుండి నమూనాలును సేకరించి పరీక్షా చేయడం అనేది ఫిబ్రవరి 2018 నుంచి సేవలు అందించండం జరుగుతుంది.

జిల్లాలో గల 4 మెడికల్ కాలేజిలలో **(ఆంధ్ర మెడికల్ కాలేజి, ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజి, గీతం మెడికల్ కాలేజి, గాయత్రీ మెడికల్ కాలేజి)** క్షయ నివారణ కార్యక్రమంలో సేవలు అందించడం జరుగుతుంది.

- ప్రతి మెడికల్ కాలేజిలో ఒక వైద్యాధికారి, ఒక టి.బి. హెచ్.వి, ఒక ఎల్.టి. ద్వా ర నిత్యం సేవలు అందిస్తూ క్షయ నివారణ కార్యక్రమం బలోపేతం చేయడం జరుగుతున్నది.

అత్యాధునిక టి.బి నిర్ధారణ యంత్రం (RTPCR) ద్వారా సేవలు అందించడం జరుగుతుంది. మన జిల్లాలో 17 కేంద్రాల్లో అనగా ఈ అత్యాధునిక పరికరం ద్వారా ఒక గంట కాలం వ్యవధిలో రోగిగ్రస్తుని తెమడ ద్వారా క్షయ వ్యాధి వున్నది లేనిది నిర్ధారించవచ్చు మరియు ఇంకొక గంట కాలం వ్యవధిలో కళ్లెలో (కఫం) క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగికి అది మొండి క్షయ వ్యాధి క్రిమి అవునో? కాదో? గుర్తించవచ్చును.

# భగత్‌సింగ్‌కు ఘన నివాళులు



నర్సీపట్నం : భగత్ సింగ్ 89వ వర్ధంతిని సోమవారం నర్సీపట్నం సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన యువకిశోర్ భగత్ సింగ్ అన్నారు. బిజెపి మత ప్రాతిపదికన పౌరసత్వం, ప్రభుత్వ పరిశ్రమలను, ఇన్సూరెన్స్, బ్యాంకులలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు లను అనుమతించి మన దేశ మనగడకు ముప్పు తీసుకొస్తుం దన్నారు. ఈ విధానాలపై భగత్ సింగ్ వారసత్వంతో మరో స్వాత్వంత్రం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు ప్రజలను వెంటాడుతున్నా కరోనా నుండి ప్రజలను రక్షించేందుకు మాస్కులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిగర్ల రాజు, నాగరమణ, కె.ప్రసన్న, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో శాస్త్రోక్తంగా ఉగాది వేడుకలు

అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కరోనా వైరస్ వ్యాప్తి నిరోధం గురించి ప్రభుత్వంవారు జారీచేసిన ఆదేశముల దృష్ట్యా రాష్ట్రంలో అన్ని ఆలయములలో దర్శనములు నిలుపుదల చేయుట జరిగినది.అదేవిధంగా స్వామివారికి చేయవలసిన అర్చనలు మరియు సేవలను ఏకాంతములో నిర్వహిచుట జరుగుచున్నది.

అలాగే ది.25.03.2020 తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినం సందర్భముగా జరుగు కార్యక్రమమును నిరాడంబరంగా నిర్వహించుట జరుగుచున్నది.

కావున భక్తులు సామాజిక దూరం పాటించవలసి యున్నందున ఉగాది పర్వదినం కార్యక్రమమునకు భక్తులెవరూ అనుమతించబడరని,ఇది ప్రజా శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న నిర్ణయం కావున భక్తులు సహకరించ వలసినదిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కోరారు.

# పోర్టు ఉద్యోగులకు ఇంటినుంచే పని

## పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ కె.రామ్మోహన్‌రావు



విశాఖపట్నం : (కరోనా) కోవిడ్-19 వైరస్‌కు సంబంధించి విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌లో చైర్మన్ కె రామ్మోహన్ రావు అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. డిప్యూటీ చైర్మన్ హరనాథ్, పోర్టు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం మార్చి 31వ తేదీ వరకు లాక్ డౌన్ ప్రకటించిన నేపథ్యంలో పోర్టులో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలకమైన నిర్ణయాలను చైర్మన్ అధ్యక్షతన తీసుకున్నారు. పోర్టులో అత్యవసర విభాగాలు మినహా మిగిలిన సిబ్బంది అంతా సాధ్యమైనంత వరకూ ఇంటి నుంచే పని చేయవచ్చని నిర్ణయించారు. విశాఖ పోర్టులో యాంత్రీకరణ విధానంలో జరిగే కార్గో హ్యాండ్లింగ్ మాత్రం యధావిధిగా కొనసాగుతుంది అని, మ్యాన్యువల్ విధానంలో 31వ తేదీ వరకు ఆంక్షలు విధించారు. సాధ్య మైనంతవరకు వ్యక్తులు ఒకచోట చేరకుండా ఉండేలా నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పోర్టు కార్య నిర్వహణ కొరకు తప్పనిసరి అయినటువంటి టగ్గులు, లాంచ్‌లు మొదలైన వాటి సిబ్బంది విధులకు సంబంధించి నియంత్రణ విధించారు. ఈ విభాగాలలో ప్రస్తుతం మూడు షిఫ్ట్ లలో(8గంటల చొప్పున) కార్మికులు పని చేస్తున్నారు. నియంత్రణలో భాగంగా ప్రస్తుతం వీటిని రెండు షిఫ్ట్‌లకు పరిమితం చేశారు. అనగా షిఫ్ట్ కి అవసరమైన కనీస సిబ్బంది 12 గంటలపాటు పని చేస్తారు.

ఇక మినిస్టీరియల్ స్టాఫ్ మొత్తం కూడా సాధ్యమైనంత వరకూ ఇంటి నుంచి పనిచేయాలని నిర్ణయించారు. అకౌంట్స్ డిపార్ట్మెంట్, జి.ఎ.డి విభాగాలకు కూడా ఇది వర్తిస్తుంది.

చీఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యుత్ సరఫరా, నిర్వహణ వంటి అత్యవసర సేవలలో పనిచేసే వారు మినహా మిగిలిన వారంతా సాధ్యమైనంత వరకూ ఇంటి నుంచే కార్యకలాపాలు నిర్వహించుకునే వీలు కల్పించారు. ఆదే విధంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో మంచినీటి సరఫరా, నిర్వహణ వంటి అత్యవసర సేవలు అందించే సిబ్బంది మినహా, మిగిలిన వారంతా ఇంటి నుంచే పని చేసుకోవాలని సూచించారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్‌కు సంబంధించి ఆరోగ్య విభాగం అంతా పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తారు. డెప్యూటీ కన్జర్వేటర్ విభాగానికి సంబంధించి పైలెట్లు, సపోర్టింగ్ స్టాఫ్ విధులలో ఉంటారు ఇక పోర్టు సెక్యూరిటీ సిబ్బంది అంతా ఎప్పటిలాగానే తమ విధుల్లో ఉంటారు.

పోర్టులో సిబ్బందికి ఇంటి నుంచే పని చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ, వారందరూ పూర్తిస్థాయిలో ఫోన్‌లో అందుబాటులో ఉండాలని అధికారులు సూచించారు.

అత్యవసరమైతే వారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరుగా విధులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు ఈ ఆదేశాలన్ని మార్చి 31 వరకు అమలులో ఉంటాయని ఉన్నతాధికారులు వెల్లడించారు.

# అకాల వర్షంతో పంటలకు నష్టం

కోటవురట్ల : అకాల వర్షాలకు రైతులు పంటలు నష్టపోయారు. లింగాపురం, తిమ్మాపురం, టి.జగ్గంపేట ప్రాంతాల్లో నువ్వు పంట దెబ్బతింది. కాపుకొచ్చిన దశలో పంట వాలి పోవడంతో నష్టం తప్పదని రైతులు అంటు న్నారు. సుమారు 10 ఎకరాల పరిధిలో నువ్వు పంట నష్టం కలిగినట్లు రైతులు చెబుతున్నారు. అదే విధంగా వరి పంటకు కూడా నష్టం జరిగింది.

## సత్యదేవుని సన్నిధిలో శీతల మహామంత్ర హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు కమిషనర్ వారి ఉత్తర్వులను అనుసరించి శ్రీ స్వామివారి సన్నిధిలో అనునిత్యం జరిగే ఆయుష్ హోమం,నవగ్రహ హోమం,ధన్వంతరి హోమం మొదలగు హోమాలకు అనుబంధంగా సోమవారం నుండి శీతలా మహామంత్ర హోమం నిర్వహించారు.ఈ హోమంలో పవిత్రేష్టి, మృగారేష్టి,సర్వపృష్ఠేష్టి, మింత్రవిందేష్టి మరియు ఐంద్రావారుణేష్టి వంటి మహా మంత్రములతో హోమం నిర్వహించటం జరుగుచున్నది.ఈ శీతల మహామంత్ర హోమం అనంతరం ది.27.03.2020వ తేదీన పూర్ణాహుతి జరుగుతుందని వైదిక సిబ్బంది తెలిపారు.ఈ హోమాలులో ఏకాంత ఆర్జిత సేవల వలె భక్తులకు అనుమతినీయక వైదిక సిబ్బంది ఆలయ సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు.

## అన్నవరంలో జనతా కర్ఫ్యూకు స్వీయ నిర్బంధం

### - నిర్మానుష్యముగా మారిన రహదారులు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు కరోనా వైరస్ యావత్తు ప్రపంచాన్నే గడగడలాడిస్తున్న వేళ అన్నవరం వాసులు స్వీయ నిర్బంధం విధించుకున్నారు.ఆదివారం ఉదయం నుంచీ గ్రామవాసులు ఎవరికి వారే తమ ఇళ్లలో ఉండిపోయారు. శుక్రవారం నుంచే రత్నగిరి శ్రీ సత్యదేవుని ఆలయం మూసివేయడంతో నిత్యం కొండపై మైకులో ప్రకటనలతో బాటు గ్రామంలో రైలు కూతలు,వాహనాల రణగొణ ధ్వనులు హోరెత్తించే ఊరిలో ఎటువంటి శబ్దాలు లేకుండా ప్రశాంతంగా మారింది. ప్రభుత్వ ఆదేశాలతో రైళ్లు, బస్సులు శనివారం రాత్రికే నిలిచిపోగా లాడ్జీలు, హోటళ్లు,దుకాణాలు,ఇతర వ్యాపారాలను స్వచ్ఛందంగా మూసివేశారు.గ్రామస్థులు తమకు అవసరమైన నిత్యావసర వస్తువులను ముందుగానే జాగ్రత్త చేసుకోవడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు.కాగా సాయంత్రం 5 గంటలకు కరోనాపై నిరంతర పోరాటం చేస్తూ బాధితులకు వైద్యసహాయం చేస్తున్న వైద్యులకు,వారి సిబ్బందికి, పారిశుధ్యపనివారికి,పోలీసులకు తమ సంఘీభావం తెలుపుతూ గ్రామంలోని అనేకచోట్ల ప్రజలు చప్పట్లు కొడుతూ అభినందనలు తెలియజేసారు.

## కారోన వ్యాధిపై అవగాహన



గాజువాక : నియోజకవర్గంలో జీవీఎంసీ 66 వార్డ్ లో వైకాపా నేత షౌకత్ అలీ ఆధ్వర్యంలో సోమవారం స్థానికులకు కరోణ వ్యాధిపై అవగాహన కల్పించి మాస్కను అందజేశారు. ఈ సందర్భంగా సౌకత్ అలీ మాట్లాడుతూ కారోన వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశుభ్రంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ మస్కలను ధరించాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరికి వారు క్వారంటాయిన్ విధిగా పాటించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అదేశాలను చూచినలను తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను తక్షణమే మూసివేయాలి

### నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు

### -జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ బి.గోపాలకృష్ణ

శ్రీకాకుళం: జిల్లాలో కరోనా వైరస్ వ్యాపించకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు. అందులో భాగంగా జిల్లాలోని పరిశ్రమలను తక్షణమే మూసివేయాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ బి.గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం వివిధ పారిశ్రామిక సంస్థలతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతీ పరిశ్రమను సోమవారం నుండి మూసివేయాలని తెలిపారు. ప్రాణాధారమైన మందులు తయారీ మరియు ఆహార ఉత్పత్తిలో ఉన్న పరిశ్రమలు మాత్రమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. సదరు పరిశ్రమలు వారి సిబ్బంది మొత్తంలో 20 శాతం లోపు సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అత్యవసర సర్వీసులో ఉన్న పరిశ్రమలు రోజుకు 3 షిఫ్టులు బదులుగా 2 షిఫ్టులకు మార్పుచేసుకొని 8 పనిగంటలను 12గంటలకు పెంచుకొని సాధ్యమైనంత జన సంచారము లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. పై నిబంధనలను అతిక్రమించిన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## గోతుల మయంగా వేలంగి - పెద మల్లాపురం రోడ్డు



అన్నవరం/శంఖవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలంలో ఉన్న గిరిజన గ్రామాలకి మానవ హక్కుల మిషన్ లీగల్ కార్యదర్శి,పెద్దాపురం డివిజన్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,ప్రత్తిపాడు కోర్టులో పినాల్ లాయర్, న్యాయవాది పిల్లి.బలరాముడు శంఖవరం నుండి వెళ్లంగి గ్రామం వరకు పర్యటించి గిరిజన సంక్షేమ,అభివృద్ధి, హక్కులు,పాలన నిధులు సద్వినియోగం,ఉప ప్రణాళిక నిధులు, జీవానాభివృద్ధి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల నిధులు సద్వినియోగం,యువత,ప్రజల కోసం గతంలో కృషి జరిగిందా అని పెద్ద మల్లాపురం,సిద్ధివారిపాలెం,డో పర్తి,కొండపల్లి గ్రామాలను సందర్శన చేయగా గిరిజన ప్రజలు వ్యక్తిగత జీవితంలో గల హక్కులు పాలన పరంగా అందించుటలో అధికారులు,ప్రజాప్రతినిధులు కృషి చేసిన దాఖలాలు ఏమీ కనిపించుటలేదు.అదే విధంగా వీరికి సంక్షేమశాఖ పని చేసినట్లు గాని,పథకాలు గురించి గానీ,చట్టాలు గురించి గాని గ్రామీణాభివృద్ధికి వీరి కోసం పనిచేసే అధికారుల వివరాలు తెలియక పోవుటగాని నేటికీ చీకటిలో మభ్యపెడుతూ,నమ్మించి వారిలో ఎదుగుదల లేకుండా చేసి ఉన్నారు,వీరికి రెవిన్యూ,వైద్య,గిరిజనాభివద్ది సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఫలాలు పొందడంలోగాని,ఫారెస్ట్ శాఖ,గ్రామాల మౌలిక వసతులు గాని,రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు కాలిపోతూ జీవించూవున్నారు అని,అదే విధంగా శంఖవరం నుండి వెల్లంగి రోడ్డు దుస్థితి దుర్భర పరిస్థితుల కారణం ఎవరు అనేది,దీని నిధులు,నాణ్యత పరిమాణాలు లోపించుటలోను, కాంట్రాక్టు లోపాలకు,ప్రణాళిక బద్ధంగా నిర్మాణం లేకపోవుట,మహిళలు,ప్రజలు సుమారు 25 గ్రామాల ఆధారమైన ఈ రోడ్డు నిర్మాణం ప్రజాప్రతినిధుల,అధికారుల నిర్లక్ష్య,వైఫల్యం చెందడం జరిగింది అని గమనిచడమైనది.దీనికి అవినీతి మూలం అని భావించడమే జరిగింది.అందు వలన పరిశీలన ద్వారా ప్రతీ ప్రాజెక్టు స్దానిక ప్రజల భాగసామ్యం,యువత సారథ్యంతో రోడ్డు నిర్మాణం,పనులు కాంట్రాక్టు ప్రమేయం లేకుండా అన్ని రంగాల ప్రజల.సారధ్యంలో అప్పగింత చేస్తే నాణ్యత కలిగి,ఉపాధి దొరికి,అవినీతి ఆరోపణలు లేని విధంగా అద్భుతమైన సాంకేతిక అభివృద్ధి జరుగుతుంది.ఈ పనులు కోసం ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులు సక్రమంగా పనిచేస్తారు అని,అదే విధంగా 2014 నుండి 2019 ఆగస్టు వరకు గల మొత్తం గిరిజన గ్రామ నిధులు మంజూరు చేసిన దాఖలా అన్నింటి మీద వివరణ,విచారణ జరిపించి నిగ్గు తేల్చేందుకు సమగ్ర రిపోర్ట్ తో కలెక్టర్ గార్కి,ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని న్యాయవాది పిల్లి.బలరాముడు తెలిపారు.

## జనతా కర్ఫ్యూపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం లో జనతా కర్ఫ్యూ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ నిర్బంధం పాటించారు.

ప్రజలు అందరూ ఇంత పటిష్టముగా కర్ఫ్యూ జరుపుతున్న సందర్భముగా వైద్య ఆరోగ్య శాఖ తరుపున వైద్యాధికారి డా.రవికుమార్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ కరోనా వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పదేపదే గ్రామస్థులకు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఆశా సిబ్బంది,ఏఎన్ఎంలు పార్వతి,భవానీ,రామలక్ష్మి, సూపర్ వైజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టచ్ స్టోన్ చారిటీస్ మరియు హరే కృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో

## ఆస్పత్రిలోనున్న రోగులకు అన్నదానాలు





విశాఖపట్నం: కరోనా జనతా కర్ఫ్యూ సమయములో కింగ్ జార్జి హాస్పిటల్ లో రోగి సహాకులకు భోజనము లేక చుట్టూ పక్కల అన్ని హోటల్స్ లేక పోవడముతో అవస్థ పడుచున్నారు. దీనిని దుష్టిలో ఉంచుకొని టచ్ స్టోన్ చారిటీస్ మరియు హరే కృష్ణ మూమెంట్: విశాఖపట్నం వారు మూడుపూటలా సుభోజనం కౌంటర్ నందు భోజనము పంపిణీచేయడం జరుగుతుంది. మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్వహించు రాత్రి వసతి గృహములలో వుడు నిరాస్యులు కరోనా జనతా కర్ఫ్యూ కారణముగా భోజనము లేక అవస్థపడుచున్నారని భోజనము అందచేయడం జరుగుతుంది. వంట చేయు పనివారికి మరియు వధించు వారికీ మా సమస్థ క్వాలిటీ డిపార్ట్మెంట్ వారిచే కరోనా రాకుండా చేయు తగు జాగ్రత్తలు శిక్షణ ఇవ్వడం జరిగింది . శిక్షణ పొందిన పనివారు వంట తయారు చేయుచున్నారు మరియు పంపిణి చేయువారు కష్టకాలంలో ఆకలితోవున్న వారికీ మేమున్నామని పంపిణి చేయుచున్నారు. బుచ్చిరాజుపాలెం షెల్టర్ 25 మంది, భూపేష్ నగర్ షెల్టర్ 40 మంది, మహారాణిపేట షెల్టర్ 30 మంది, చిన్న వాల్తాయిర్ షెల్టర్ 25 మంది, ఆరిలోవ షెల్టర్ 35 మంది రోజు భోజనము సరఫరా చేయడం జరుగుతుంది. కష్టకాలంలో ఆకలితో వున్నా వారికీ మేమున్నామని సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది .ఈ పంపిణీలో పలుగున్న వాలంటీర్స్ సేవలు మరుపురానివి .. ఈ కార్యక్రమాలు డాక్టర్ నిష్కించిన భక్తదాస గారు ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ వారి ఆధ్వర్యములో నిర్వహించు చున్నాము. ఈ కార్యక్రమమునకు భోజన సరఫరా వాహనములు తిరుగుటకు అనుమితి పత్రం జీవీఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జె. శ్రీనివాసుగారు ఇవ్వడం జరిగింది . మా సంస్థ తరుపున వారి సహమునకు ధన్యవాదములు తెలుపుచున్నాము.

## అదనపు సంచాలకులు పుర పరిపాలన శాఖ అధికారిగా కె రమేష్



కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె రమేష్ ప్రస్తుతం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ గా మరియు కాకినాడ స్మార్ట్ సిటి కార్పొరేషన్ లిమిటెడ్ నకు సి.ఇ.ఓ. మరియు ఎం.డి.గా సంవత్సరం 2018 నుండి విధులు నిర్వహించుచున్నారు.కమిషనర్ .కె.రమేష్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రస్తుతం అదనపు సంచాలకులు పుర పరిపాలన శాఖ గా పదోన్నతి కల్పించినారు. ఇంకనూ ప్రభుత్వ ఉత్తర్వులు రావలసియున్నది. కె.రమేష్ సంవత్సరం 1996 నందు భీమునిపట్నం గ్రేడ్ 2 పురపాలక సంఘం నందు కమిషనర్ గా ఉద్యోగ జివితంను ప్రారంభించి సంవత్సరం 2001లో గ్రేడ్ 1 పురపాలకసంఘము ఖమ్మం నకు కమిషనర్ గా,తదుపరి స్పెషల్ గ్రేడ్ జోనల్ కమిషనర్ గా గాజువాక రీజియన్ నందు,సంవత్సరం 2014లో ప్రాంతీయ సంచాలకులుగా రాజమండ్రి రీజియన్ కు,సంవత్సరం 2017లో గ్రేటర్ విశాఖపట్నం రీజియన్ నకు ప్రాంతీయ సంచాలకులుగా తదుపరి కాకినాడ నగరపాలక సంస్థకు బదిలీపై వచ్చినారు.

కాకినాడ నగరపాలక సంస్థ సిబ్బంది ఈ విషయంపై కమిషనర్‌ని కలసి వారియొక్క అభినందనలు తెలిపినారు.సదరు కార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీ.సి.హెచ్.నాగ నరశింహారావు గారు,ఉప కమిషనర్ .సి.హెచ్.సత్యనారాయణ మేనేజరు, మురళీ,సెక్రటరి సత్యనారాయణ ఆర్.ఓ.శ్యామ్యుల్, ఇతర సిబ్బంది పాల్గొనినారు.

## మానికిరెడ్డి సేవలు అభినందనీయం'

### స్పెషల్ జ్యూడీషియల్ జడ్జి పద్మారావు




కాకినాడ: ఉభయ గోదావరి జిల్లాలలో మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ చేస్తున్న సేవలు అభినందనీయమని కొవ్వూరు స్పెషల్ జ్యుడీషియల్ జడ్జి చింతా పద్మారావు అన్నారు. మార్వెల్ బుక్ ఆఫ్‌రికార్డ్స్ సామాజిక సేవలో తక్కువ సమయంలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువ సేవలు చేసినందుకు గాను డా.మానికిరెడ్డి సత్యనారాయణకు కొవ్వూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డ్ ధ్రువీకరణ పత్రాన్ని, జ్ఞాపికను, మెడల్‌ను జడ్జి పద్మారావు చేతులమీద అందజేసారు. మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డా.అద్దంకి రాజా మాట్లాడుతూ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, కాలేజీలలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సేవతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ ద్వారా సేవా కార్యక్రమాలు.దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాల ఆడ పిల్లలకు ఉన్నత విద్యకు నగదు ప్రోత్సహకాలు.ఎయిడ్స్, కుష్టు నివారణా కార్యక్రమాలు తక్కువ సమయంలో ఎక్కువ అవగాహనా కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా గుర్తించి ఈ రికార్డును అందించామన్నారు.

కార్యక్రమంలో జి.కె స్టడీ సర్కిల్ నిర్వాహకుడు సామాజిక వేత్త గెల్లా కేశవ, పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకుడు నంబూరి మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా నిర్మూలనకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి:

## కాకినాడ జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి



కాకినాడ: జిల్లాలో కరోన వైరస్ నిర్మూలన చర్యలు భాగంగా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డి.మురళీథర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టర్ కార్యలయంలో వివేకానంద హాలునందు జిల్లా అధికారులతో కలెక్టర్ డి.మురళీథర్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ లక్ష్మీశ లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 31వ తేది వరకు ప్రజలు గృహాలకు పరిమితమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరోన వైరస్ పట్ల ప్రజలు ఎవ్వరూ భయంధోళన చెందవలసిన అవసరం లేదని, అందరూ ఖచ్చితంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక దూరం పాటించాలన్నారు. జిల్లా వాసులకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా కలెక్టరేటు నందు వివేకానందా హాలులో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ , సివిల్ సంప్లయి , పోలీస్ , పారిశుధ్యం , ట్రాన్స్ పోర్టు మరియు సమచార పౌరసంబంధశాఖల సిబ్బంది కంట్రోల్ రూమ్ నందు నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. కంట్రోల్ రూమ్ కి ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సంబందిత ప్రాంతం అధికారులకు సమాచారం తెలియజేయలన్నారు . హోటల్స్ , షాపింగ్ మాల్స్, తెరవకుండా కార్పొరేషన్ అధికారులు , పోలీస్ సిబ్బంది విధిగా పర్యవేక్షణ చేయలన్నారు.ట్రాన్స్ పోర్టు అధికారులు అత్యవసర పరిస్థితులలో ఆటో , టాక్సీలకు మాత్రమే అనుమతి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పరిశ్రమలు నడిపేవారు సంబంధిత అధికారులు ఆ పరిశ్రమలలో భద్రతను పరిశీలించి అనుమతులు ఇవ్వాలన్నారు. రొయ్యల ప్రోసెసింగ్ పరిశ్రమలలో పని చేసే సిబ్బందికి మాస్క్ లు , శానిటైజర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరిశ్రమల వద్ద కరోనా వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తెలిపే గోడ పత్రికలు అంటిచాలన్నారు.పరిశ్రమలలో పని చేసే సిబ్బందిని తీసుకెళ్లే వాహనాలకు అనుమతి తీసుకోవాలన్నారు. మత్స్యశాఖ సంబందించి చేపలు , రొయ్యల పిల్లలను (హాఛరిస్ వద్ద) పెంచే రైతులు పెంపకం మద్యలో ఉన్నవాటిని కొనసాగించి , కొత్తగా ప్రారంభించే వాటి విషయంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మానుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు నిరంతరం సెంటర్ల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.

ప్రతి నియోజికవర్గానికి 100 పడకల ఐసోలేట్ వార్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టరు తెలిపారు.డివిజనల్ స్థాయి అధికారుల నుండి క్షేత్రస్థాయి అధికారుల వరకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే వ్యక్తుల సమాచారం విధిగా సేకరించాలన్నారు.

ఈ సమావేశంలో జేసి-2 జి.రాజకుమారి , డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, డిఎమ్ అండ్ హెచ్ఓ బి.సత్యసుశీల , జిజిహెచ్ పరిపాలన అధికారి ఎమ్.రాఘవేంద్రరావు , డిపిఓ నాగేశ్వర్ నాయక్ , అడ్మిన్ ఎస్పీ కరణం కుమార్ ,డిఎమ్ సివిల్ సప్లయర్ జయరాములు , పిడి డ్వామ శ్యామల , ఆర్టీఓ వెంకటేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# కరోనాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు

- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
- మండల అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ
- గ్రామ మరియు వార్డులలో ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ
- విదేశాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి తప్పనిసరిగా హోమ్ ఐసోలేషన్ చర్యలు
- నిత్యావసర, మరియు మెడికల్ షాపులు మాత్రమే అనుమతి
- జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ వీడియో కాన్ఫరెన్స్




విశాఖ సిటీ : కరోనా మహమ్మారి వ్యాపించకుండా దానిని అరికట్టడానికి పకడ్బందీగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జాయింట్ కలెక్టర్లు, ఆర్ డి వోలు, తాసిల్దార్‌లు ఎంపీడీవోలు, జోనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు దిశానిర్దేశాలను సూచిస్తూ 207 జీవో ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేశారని, వారి ఆదేశాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలి అన్నారు.

కరోనా వ్యాప్తి చెందకుండా అన్ని గ్రామాల్లోనూ, పట్టణ పరిధిలో అన్ని వార్డులలో రెవెన్యూ, వైద్య, మునిసిపల్, పోలీస్ అధికారులతో కూడిన బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం మండలాలలో తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్‌హెచ్‌వోలతో కూడిన త్రిసభ్య కమిటీగా ఏర్పడి ఆయా మండలాలలో పర్యవేక్షించాలి అన్నారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు గ్రామస్థాయి ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలు మరియు వార్డులలో సంబంధిత విఆర్వో, ఏఎన్‌ఎం, గ్రామ, వార్డు వాలంటీర్లు, హోంగార్డ్ లేదా బీట్ కానిస్టేబుల్ ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. విదేశాల నుండి వచ్చే వారి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారు తప్పనిసరిగా 14 రోజుల పాటు హోం ఐసోలేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారిని కూడా హోం క్వారన్‌టైన్‌లో ఉండేలా వారికి తెలియజేయాలన్నారు. విదేశాల నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు సక్రమంగా హోమ్ ఐసోలేషన్ పాటించకుండా బయట తిరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, కాబట్టి సంబంధిత మండల మరియు గ్రామ సిబ్బంది బృందం ఆయా ఇళ్లకు వెళ్లి వారి పూర్తి వివరాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. హోమ్ ఐసోలేషన్ ఉండేందుకు వారు నివసించే గృహాలు అనుకూలంగా లేనిపక్షంలో విశాఖ విమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగిందని వారిని అక్కడికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎవరికైనా జ్వరం, గొంతు గరగర, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, పొడిదగ్గు లాంటి వ్యాధి లక్షణాలతో ఉంటే అనుమానిత కేసుగా గుర్తించి ఐసోలేషన్ హాస్పటల్లో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులను కూడా పరీక్షలు నిర్వహించాలన్నారు. మండల మరియు పంచాయతీ అధికారుల బృందం ఆయా గ్రామాలలో ప్రతీ ఇంటిని సందర్శించి సంబంధిత నివేదికను తయారుచేసి ప్రతిరోజు సాయంత్రం 4.30 నిమిషాలకు పాడేరు సబ్ కలెక్టర్‌కు అందజేయాలన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్‌ను తు.చ. తప్పకుండా తక్షణం పాటించాలన్నారు. ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ప్రజలు నిలబడకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, కిరాణ షాపులను మాత్రమే తెరిచి ఉంచాలని మిగిలిన ఎటువంటి షాపులను తెరవ రాదని, ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శంకర్ లోతేటి, పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జునసాగర్, ఆర్డీవో పెంచల కిషోర్, డి పి ఓ గోవిందరావు తదితరులు హాజరయ్యారు.



# లండన్ నుంచి వచ్చిన యువకునికి కరోనా పరీక్షలు

- స్వయంనియంత్రణతోనే వ్యాధిని తరిమికొడదాం
- కరోనా సేవకులందరికీ ధన్యవాదాలు
- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




పద్మనాభం: మండలం రేవిడి గ్రామానికి చెందిన ఒక యువకునికి (30) కరోనా అనుమానిత కేసుగా గుర్తించారు. పద్మనాభం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. వివరాల్లోకి వెళితేణ్ణ రేవిడి గ్రామం నుండి ఉన్నత చదువుల నిమిత్తం లండన్ వెళ్లిన యువకుడు ఇటీవల స్వగ్రామానికి వచ్చి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. గ్రామంలో ఇతరులకు సోకకుండా వైద్య, రెవిన్యూ, వాలింటీర్స్, అధికారులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి సర్వే చేయాలని ఎమ్మార్వోల, ఏఎమ్మార్వోలను మంత్రి ఆదేశించారు. అనుమానితులను అందరిని ఐసోలేషన్ వార్డులకు పంపాలని, సెల్ఫ్ క్వారంటైన్ పాటిస్తూ, సామాజిక భద్రత పాటించాలన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం కరోనా నివారణలపై పూర్తి చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

కరోన మహమ్మారిని స్వయం నియంత్రణ ద్వారా ఎదుర్కొందామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు పేర్కొన్నారు. క్వారంటైన్లో ఉన్న వాళ్ళు నియంత్రణ పాటించాలని తెలియజేశారు. జనత కార్ఫ్యూకి వివిధ రంగాల నుంచి బాధ్యతలు నిర్వహించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జనతా కర్ఫ్యూలో భాగంగా కరోనా బాధితులకు సేవలందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ, పారిశుద్ధ్య, మీడియా, పోలీస్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామ వాలంటీర్స్‌కి అభినందనలు తెలియజేశారు. మానవ సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, పరోక్షంగా సమాజ సేవకు పాల్పడుదామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.

## ఆటో, క్యాబ్ రాకపోకలను తక్షణమే నిలిపివేయాలి

- కరోనా ఉధృతిని అరికట్టేందుకు సహకరించండి
- ప్రజా రవాణా నియంత్రించండి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- 15 రోజులపాటు వాహనం సీజ్.. అనంతరం పర్మిట్ రద్దు
- ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం



విశాఖ సిటీః లాక్ డౌన్ సందర్భంగా ఆటో, క్యాబ్ రాకపోకలన్నీ తక్షణమే నిలిపివేయాలని ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం పెర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వార తెలియజేసారు.

కరోనా ఉధృతిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం అంతటా లాక్ డౌన్ ప్రకటించిన నేపధ్యంలో జిల్లాలో ఆటోలు, ట్యాకీలు, క్యాబులు, ఒలా, యూబర్, ర్యాపిడో జూమ్, తదితరులు సహా ప్రయాణీకులను చేరే వేసే వాహనాల రాకపోకలన్నీ వెంటనే నిలిపివేయాలని అదేశించారు. వైద్యపరంగా తప్ప మరియే ఇతర పనుల మీద బయటికి రాకూడదని స్పష్టం చేసిన ఆయన నిబంధనలను ఉల్లంఘించే ప్రయాణీకులను చేరవేసే వాహనాలను 15 రోజుల పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం వాహనాల పర్మిటును రద్దు చేస్తామని తెలిపారు. వైద్యావసరాల కోసం అత్యవసరంగా వెళ్ళాల్సి వచ్చినపుడు మాత్రమే పైన తెలిపిన వాహనములను వినియోగించాలని, ప్రతి ఒక్కరు స్వీయ నిర్భంధంలో ఉండి తమకు సహకరించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ మాస్క్‌లను ధరించండి

వైసీపీ నేత దామా సుబ్బారావు





గాజువాక: కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండ ఉండటానికి బయటకి వచ్చే సమయంలో ప్రతి ఒక్కరూ మాస్క్‌లు వాడాలనీ 86వ వార్డు వైసీపీ నేత దామా సుబ్బరావు అన్నారు, కరోనా వైరస్ మహ్మారి నోరు, ముక్కు ద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశించకుండా మాస్కులు ధరించాలని దామా సుబ్బరావు తెలియజేశారు. సోమవారం కూర్మన్నపాలెం జంక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మాస్క్ లు పంపిణి చేశారు దామా సుబ్బరావు. అలాగే ప్రధాన రహదారిలో రోజు కూలీల వద్దకు వెళ్ళి కరోనా వైరస్ మహ్మారిపై అవగాహన కల్పించి వాళ్ళకి కూడా మాస్కులు అందజేశారు.

ఈ సందర్భంగా దామా సుబ్బారావు మాట్లాడుతూ కారోన మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను, నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించి, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనలను పాటిద్దాం కారోనను కూకటివేళ్ళతో నశింపజేసి కారోన రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని దామా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చేగొంటి శ్రీను, సాయి, నజీర్ , మెడికల్ బాబు, రామచంద్రరాజు తదిత రులు పాల్గొన్నారు.

చదవండి
చదివించండి
విజయభాను

## సురేంద్ర ఆధ్వర్యంలో మాస్కుల పంపిణీ



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకుడు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో సోమవారం రూ. 50 వేల విలువ చేసే 500 మాస్కులను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక 81వ వార్డు పరిధిలో వన్‌వే ట్రాఫిక్ డౌన్, బాలాజీరావుపేట, రామునాయుడు కోలనీ, నెయ్యిలవీధి, గవరపాలెం, అరుంధతి నగర్, తదితర ప్రాంతాలలో ప్రజలకు కరోనా వైరస్ సోకకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు మాస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టణ ఎస్సైలు చక్రధర్, రామకృష్ణ, రాము హాజరై వారి చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాస్కులు దొరకని పరిస్థితిలో ఇంటింటికీ మాస్కులు పంపిణీ చేస్తున్న సురేంద్రను అభినందించారు. అలాగే కరోనా వైరస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ... కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రతీ ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని అలవరుచుకోవాలన్నారు. బయటకి రాకుండా ఇంటికే పరిమితమైతే కరోనా వైరస్‌ని అరికట్టవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల రాంబుజ్జి, దొడ్డి జగదీష్, మళ్ల గణేష్, కొణతాల తులసీ, వేగి కృష్ణ, తనుకు రవి, మళ్ల గణేష్, యల్లపు శ్రీనివాసరావు, పాలమరశెట్టి మధు, కాంధ్రేగుల మురళీ, మళ్ల సూరిబాబు, గోల్డ్ వాసు, దొర, సురేష్, శ్రీను, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ విమాన సర్వీసులపై కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణ చర్యల్లో భాగంగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అంతర్జాతీయ విమాన సర్వీసులపై కేంద్రం వారం రోజుల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్ని దేశీయ విమాన సర్వీసులను మంగళవారం(మార్చి24) అర్ధరాత్రి నుంచి రద్దు చేస్తు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విమానయాన శాఖ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే విమానయాన సంస్థలు మంగళవారం రాత్రి 11.59 గంటలకు ముందే తమ సర్వీసులు గమ్యస్థానాలకు చేరేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. అయితే కార్గో విమాన సర్వీసులపై ఎలాంటి ఆంక్షలు లేవని తెలిపింది. దేశంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా రైళ్లను రద్దు చేయడంతోపాటు, అంతరాష్ట్ర రవాణాను రద్దు చేసింది.

### రోగ నిరోధక శక్తిని పెంచే పదార్థాలు

కరోనా వైరస్ విజృంభిస్తున్న ఈ తరుణంలో రోగ నిరోధక శక్తి పెంచుకోవడం తప్పనిసరి.
ఈ కింది పదార్థాలు ఆహారంలో ఉండేట్లు చూసుకోండి.

**పండ్లు:** నారింజ, పైనాపిల్, కివీ, జామ, టమాట, **కూరగాయలు:** క్యారెట్లు, బచ్చలి కూర, పాలకూర, క్యాబేజీ, కాలిఫ్లవర్, వంకాయ, క్యాప్సికమ్

**గింజలు:** రాత్రి నానబెట్టిన బాదం, అక్రోటు కాయ, నిమ్మకాయ, అల్లం, వెల్లుల్లి, పసుపు, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు, గ్రీన్ టీ తీసుకోండి.



విశాఖ రంగిరేజు వీధికి చెందిన కట్టమూరి హరిప్రసాద్ అనే అతను ఆదివారం దుబాయ్‌లో ఖతర్ నుండి వచ్చినందున చెస్ట్ ఆసుపత్రి ఐసోలేషన్ సెంటర్‌కి తరలిస్తున్న దృశ్యం

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com